Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316143 Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 10-10-1944 No 154

సీజ్ ఫ్రీడ్ లైనులో గండ్లు

ఆ కెను ప్రాంతంలో దారుణ యుద్ధం

మెట్టు వద్ద కొత్త విజృంభణ

లండను, అక్టోబరు 8: సీగ్ ఫ్రీడు గుర్తుశేణిలో ఆకెనకు ఉత్తరంగా అమెరికన సేన పురోగమించుచున్నది. ఆక్కడ శత్రువులు, ఆమెరికను సేనలు పరిహద్దులకు ముందుకు పోయినది. ఈ లెండోర్ఫ్ ప్రాంతంలో కూడా కొంచెం ముందుకుపోయి ది. ఈ విధంగా అమెరికను సేన ఒక మైలు ముందుకు పోవుటవల్ల యెరువనున్న జర్మనుసేన తప్పించుకొని పోవుటకై మిగిలియున్న 8 మైళ్ల వెడల్పుపరకు ఇప్పుడు 4 మైళ్ల వెడల్పుపరుగు సన్నగిల్లినది.

ఈ విధంగా మెల్ల మెల్లగా అక్కడ చిక్కుపడియున్న జర్మనుసేన పారిపోవుటకు వీలులేకుండా అమెరికనుసేన చుట్టుముట్టి దిగ్బంధనము చేయుటకు ప్రయత్నించుచున్నది ఈ దిగ్బంధనము పూర్తికావచ్చినది. ఆకెనకు దక్షిణంగాకూడా అమెరికను సేన ముందుకు విస్తరించింది. ఉత్తరంగా యిదివరకే ముందుకు పోయ్యుకొని పోగలేదు. ఆకెన నగరమును అమెరికనులు ఆవరించుచున్నారు.

తప్పించుకొను మార్గం సంకుచితమగుచున్నది

తొలి నేడు వచ్చిన కొత్తవార్తలనుబట్టి జర్మనుసేన తప్పించుకొని పారిపోవుటకు గల సందుమార్గము యింకా సురింత సంకుచితమై 4 మైళ్ళ వెడల్పుగలదై యిప్పుడెక్కువగా లేదు. కొంత అమెరికనుసేన ఉత్తరంగా పోయి ఆఫెనుసరిహద్దులకు చేరెను. జర్మనులు ప్రతిఘటనను తీవ్రంగా కొట్టుచునే యున్నారు. కాని, ఆకెను నగరమునకు వైవృతిగాను, ఆగ్నేయంగాను అమెరికనుసేన ఒకమైలు ముందుకు పోయింది. దక్షిణమందు మరికొంతసేన అమెరికనుల సహాయార్థంగా వస్తోంది.

అమెరికనుసేన యీ విధంగా ఆకెను కద్ద ముందుకు చొచ్చుకొని పోయినప్పటికి, సీగ్ ఫ్రీడులైను అక్కడ భేదింపబడినట్లుగా యింకా నిశ్చయంగా చెప్పుటకు వీలులేదని మిత్రసైనికాధికారులు అనుచున్నారు.

ఆకెను-కులోను రస్తాసమీపంలోనున్న క్రూసిఫిక్సుహిల్ అనే కొండను అమెరికనుసేనలు నేటి సాయంకాలం ఆక్రమించాయి. ఆకెనకు 5½ మైళ్లలో ఉన్న స్ట్రాబ్ అనే ప్రదేశానికి అమెరికనుసేన చేరింది. ఇవిగాక మరొక మూడు పట్టణాలు పట్టుకోబడెను. నేడు 750 మంది జర్మనులు ఖైదీలుగా పట్టబడిరి.

అమెరికన్లు ఆక్రమించిన క్రూసిఫిక్సుహిల్ అనే కొండ ఆకెనకు ఈశాన్యంగా 4½ మైళ్ల దూరంలో ఉంది. దానిని ఆక్రమించుటకు ముందు నెర్లాకెన్‌హీడ్ అనే గ్రామాన్ని ఆక్రమించారు. ఆకెనపట్టణం యిప్పుడు కొంచెమించు మించుగా నలువైపుల అమెరికను సేనచే ఆవరింపబడియున్నది.

సీగ్ ఫ్రీడ్ లైను మరొకచోట భేదింపబడుట

మెర్క్ స్టీనుకన్ను గీలెన్ కిర్చెను గన్ను మధ్య మరొకచోట అమెరికను సేన సీగ్ ఫ్రీడు గుర్తుశేణిని భేదించుచున్నది. ఈ అమెరికనుసేనతో కలిసికొనుటకై ఆకెనపట్ల నున్న జనరలు హోడ్జెనుగారి అమెరికనుసేన ఆకెనకు తూర్పువైపున ముందంజవేసి వాయవ్యంగ పురోగమించెను. ఈ విధంగా ఆకెనను నలువైపుల అమెరికనుసేనలు ఆవరించుటవల్ల ఆకెనలోనున్న శ్రేష్ఠమైన 1500 మంది జర్మను సైనికులు గలవైన్యం తప్పించుకొని పోవుటకు వీలులేకుండా బంధింపబడుచున్నది.

అమెరికనులు ప్రయోగించిన రహస్యాయుధం

ఆకెనకుపోయే ఒక ట్రాంబండి పట్టాలమీద నిలిచిఉండగా అమెరికనులు దానిని చూచారు. దానినిండా మందుతోటాల నింపి వేశారు. ఆ ట్రాంబండిమీద "వి-3" అనే పెద్ద అక్షరాలతో వ్రాసి దానిని మందుతోటాల బరువుతో విడిచిపెట్టారు. అది అతివేగంగా ఆకెను నగరంలోనికి వెళ్లింది. ఇది ఒక రహస్యమైన అమెరికను రహస్యాయుధంగా కొత్త ప్రయోగం చేశారు.

సరిహద్దులనుండి జపానుగస్తీదళాల ఉపసంహరణ

టడ్డీం వద్ద యుద్ధచర్యలు సాగుచున్నవి

క్యాండి, అక్టోబరు 8: ఆదివారం నాటి అగ్నేయ ఆసియాయుద్ధ కార్యాలయ ప్రకటన యిలా దెలుపుచున్నది

ఇంఫాలు అరఖాన్ సరిహద్దులో టాంగ్ బజారుకు ఉత్తరాన మనస్థావరాల చుట్టూ ఆయత్తమై చురుకుగా వ్యవహరిస్తూ యుండిన నాలుగువందలకు పైగా జపాను గస్తీ సైనికుల జట్లు యిప్పుడు ఉపసంహరిస్తున్నయి. సంగూలోయలోని పరిస్థితియందు మార్పేమీలేదు ఇక్కడ పశ్చిమ ఆఫ్రికాదళాలు శత్రువులో యింకా కలిసియుండుచునే యున్నారు.

మిత్రవిభాగాలు గత 48 గంటలుగా బర్మాలో అన్నిప్రాంతాలందలి శత్రువు స్థావరాలమీద విస్తారంగా దెబ్బ తీసినవి. ఒక శత్రువునూ వాళ్లమెరగ్గబడెను. ఒక మిత్రివినూ కిప్పిపోయెను.

జపానుసైనికు లెక్కువసామానం ప్రదర్శించలేదు

అసోసియేటెడు ప్రెస్ ప్రత్యేకవిలేఖరి ఆలెన్ హంఫ్రెస్ గారు యిలా దెలుపుచున్నారు:

ఇండో ఆరఖాన్ సరిహద్దుదాటి 14 వ సేన స్థావరాలస్థితిని తెలుసుకోటానికి రహస్యంగా చొచ్చుకొని వచ్చిన శత్రు గస్తీ దళాలు యిప్పుడు మళ్లీ ఇండియానుండి ఉపసంహరించుచున్నవి. ఈ దళాలలో కొన్ని వందలమంది శత్రుఖైదులు యిత్యాది యుద్ధసామగ్రులతో మన స్థావరాలమీదికి విజృంభింపసెంచిరి కాని వారేమాత్రంగాని సాహసం ప్రదర్శించలేదు. స్వల్పసంఘర్షణలతోనే వారిని మనసేనలు నెట్టివేసినవి. టాంగ్ బజారు ఉత్తరాన శత్రు గస్తీ సైనికులువారు దాగియుండిన స్థలంనుండి బుధవారంనాడు బయట కన్పించిరి. ఒకచోట 150 మంది శత్రుసైనికులు ఒక నది దాటుచుండగా మనవారు పొంచియుండి వారిని హతమార్చిరి. (అ. ప్రె.)

అమెరికను మానవ సైన్యం మెట్టుకున్ను నాన్సీకిన్నీ మధ్య నున్న 20 మైళ్ల వెడల్పు ప్రదేశంలో అనేక ప్రదేశాలలో ముందుకు చొచ్చుకొనిపోవుటకు శత్రుస్థావరములపై దండెత్తినది.

యూబ్రాంకనకు తూర్పుగా ఉన్న ఛెర్గెన్‌డార్ఫును ఆగ్నేయంగా ఉన్న బాస్వీలరును మిత్రసేనలు ఆక్రమించాయి.

ఆకెనరంగంలో ఉత్తర ప్రాంతంలో వాల్డెనెత్‌ను మిత్రసేన ఆక్రమించింది.

మెట్జువద్ద మిత్రసేన మెజిక్సు లామెట్టులో ప్రవేశించింది. అక్కడ క్రియాంటు కోటలో పోరాటం జరుగుతోంది. లక్సెంబర్గు ప్రాంతంలో ఎట్టర్‌నాక్ నుండియు వర్మెలో పోజెనుండియు శత్రువులు తరిమివేయబడిరి.

అమెరికను మానవ సైన్యం మెట్టుకున్ను నాన్సీకిన్నీ బాగా విజృంభించి పురోగమనం సాగిస్తోంది. అప్పుడే 6 మైళ్లు ముందుకుపోయి 6 పట్టణాలను శత్రునిశ్శేషమొనర్చినవి.

జరలు పాటన్సుగారి నాయకత్వం క్రింద ఈ అమెరికను మానవసైన్యం భూగవరణములను కల్పించుకొని అ భాగమురుగునే ముందుకు పోగల్గినది.

నాయకులందరినీ విడుదలచేయాలి

ఒకరినివిడిచినప్పుడుతక్కిన వారిని ఏలవిడువరాదు?

ఇండియాలీగు అభివాంఛ

లండను, అక్టోబరు 7: డాక్టరు సయ్యదు మహమ్మదుగారి విడుదల భారతీయప్రజాభిప్రాయమూ, విదేశీప్రజాభిప్రాయమూకూడా ప్రభుత్వంపైపెట్టిన ఒత్తిడికి సుభోదరక్షణంగా కనిపిస్తున్నది. డాక్టరు మహమ్మదుగారిని విడుదల చేసినప్పటికి తతిమా ముఖ్య భారతీయ నాయకులను, అందులోనూ ప్రధానంగా నెహ్రూ మొదలానా అజాదుగార్లను సూత్రం ఇంకా చెరలో పెట్టియుంచడం ఏటి న్యాయము? ఈ దృష్ట్యా అమెరికారు గతవారం కౌనుస్సులో చేసిన ప్రకటన శుద్ధ అసందర్భంగా తోస్తున్నది. ఏమయినప్పటికీ, సయ్యదుమహమ్మదువిడుదలకు వెనువెంటనే ఆయన సహనాయకులందరి విడుదలకూడా త్వరలో జరుగవచ్చునని మేము ఆశిస్తున్నాము"

ఆఖరున ఇండియా లీగువారు డాక్టరు మహమ్మదుగారు విద్యాశాఖ మంత్రిగా వుండి లీహారుకు చేసిన సేవను, నిరక్షరాస్యతను జయప్రదంగా నిర్మూలించిన ఆయన చాకచక్యాన్ని ఘనంగా ప్రస్తుతించారు. ఆయన సలహా సంప్రతిపులు భారతీయ ఏకత్వసాధనమార్గాలలో చాలా తోడ్పడగలవని కూడా వెల్లడించారు.

కామన్ వెల్తు పక్షం

లండన్, అక్టోబరు 8: కార్మిక పక్షం ఇప్పుడున్న కోలిషన్ ప్రభుత్వమును వదలే పద్ధతిమీద కామన్ వెల్తు పక్షం కార్మిక పక్షంతో చేరటానికి వారితో సంప్రతింపులు జరుపుటకు కామన్ వెల్తు పక్షం ఒక ఆంతరంగిక సమావేశములో నిర్ణయించినది.

నాహస్ పాషా బర్తరపు

ఫరూకు రాజుకు వాఫ్దుపార్టీ నాయకునికి ఏర్పడినవిభేదాలపరిణామం

కైరో, అక్టోబరు 8: ఫరూక్‌రాజు నహస్‌పాషా మంత్రివర్గాన్ని రద్దుచేస్తూ ఒక హుకుం జారీ చేశాడు.

కైరోలో యీవార్త చాలా ఆందోళన కలుగజేసింది. ఈ సంగతి కైరో రేడియో ఇంగ్లీషు, అరబ్బీ, ఫ్రెంచి భాషల్లో ప్రసారం చేసింది చాలా కాలంగా రాజుగారికి ప్రధానికి విభేదాలున్న సంగతి అందరికి తెలిసిందే

ఈ మధ్యన పబ్లిసెక్యూరిటీడైరెక్టరు ఉద్యోగానికి నహస్ పాషాస్వస్తి చెప్పాడు. దాంతో యీ పొగ బాగా రాజినహస్ పాషా బర్తరపు రాజుపుట్టాల్సినవలసాయంత్రం ఫరూకులాజు రంజానికి సందర్భంలో ప్రార్థనకు వెళ్లగా నహస్ పాషా చిరకాలం వర్ధిల్లుగాక అనేటటువంటి నోటీసులు యెరుకు బడ్డయి. ఆనోటీసులు అక్కడవుండి తీసివేయల్సిందిగా సదరు డైరెక్టరును రాజుగారు కోరారు ఆతనా విధంగా చేశాడు. తర్వాత యింకా గంటా నడిచింది.

నహస్‌పాషాకు రాజుగారి లేఖ

నహస్ పాషాను బర్తరపు చేస్తూ వారికి వ్రాసిన లేఖలో ఫరూక్ రాజు యిట్లా దెలిపెను: ప్రజా స్వామ్య సిద్ధాంతాల నవసరించి దేశ పరిపాలనను సాగించాలని నేను ఆశిస్తున్నాను. రాజ్యాంగ విధి నియమాలను సరిగా అనుసరిస్తూ పౌర హక్కులకు ఏమాత్రం భంగంకలుగకుండా వారికి అన్నవస్త్రాదులకు లోటులేకుండా, ఏర్పాటుచేయాలని నేను వాంఛిస్తున్నాను మీరు యిరవ మంత్రులు చేసినసేవకు నేను కృతజ్ఞుడను.

నహస్‌పాషా పూర్వచరిత్ర

నహస్ పాషాగారు వెనుక 1937 డిశంబరులోకూడా ప్రధానమంత్రిపదవినుండి బర్తరపు చేయబడిరి. 1938 ఎన్నికలలో అతని పార్టీకి బలం లేకపోయినది నహస్ పాషా ఆంగ్లో యీజిప్షియన్ ఒడంబడిక సమీక్షకుగాను కృషి సలిపిరి.

1942 సంవత్సరమున మంత్రివర్గంలో ప్రతిష్ఠ భిన్న ఏర్పడినప్పుడు రాజుగారు నహస్ పాషను పిలిపించి మంత్రివర్గ మేర్పరుప వలయునని కోరిరి. పార్లమెంటు ఎన్నికలు జరుగవలెనను షరతుపై కిరు

1942 ఫిబ్రవరి నెలలో ప్రధానమంత్రి పదవిని అంగీకరించిరి. ఈ ఎన్నికలలో 228 పక్షమునకు గొప్పవిజయం లభించినది.

కొత్తప్రధానికి సలుపు

కైరో, అక్టోబర్ 9; కొత్త మంత్రివర్గమును యేర్పరచుటకొరకు ఫరూక్ రాజు అహ్మద్ మెహర్ పాషాగారిని ఆహ్వానించెను.

మాజీమంత్రుల విడుదల

వెనుక మంత్రులుగా నుండిన మక్రం ఎబిడ్ పాషా, అలిమెహర్ పాషాగార్లు విడుదల చేయబడినట్లు ప్రకటింపబడెను.

మక్రంఎబిడ్ పాషా 1936, 1942 సంవత్సరాలలో రెండు పర్యాయములందు ఆర్థిక మంత్రిగా నుండెను.

అతిడు 15 యేండ్లుగా వాఫద్ యీజిప్షియను జాతీయపక్షమునకు కార్యదర్శిగా నుండెను. 1942 నుండి అతనిని ఆనాటి నుండి తొలగించి అదే సంవత్సరం మేలో అరెస్టుచేశారు.

అలీమెహర్ పాషా ఆక్సిస్ పక్షపాతి అనే సందేహంతో 1942 ఏప్రిలు నుండి నిర్బంధంలో నున్నాడు. 1936, 1939 సంవత్సరాలలో అతడు ప్రధానిగా పని చూచెను. రాయిటరు.

గ్రీసునుండి నాజీ ఉపసంహరణ

నాప్లియాన్‌రేవు మిత్రకైవసం

లండన్, అక్టోబరు 8: గ్రీసులో పెలోపానీసెస్ భూసంధికి 80 మైళ్లు దక్షిణాన నాప్లియాన్ రేవు మిత్రసేనలలో బడిపోయినదని నేటి మిత్రకార్యాలయ ప్రకటన దెలుపుచున్నది.

గ్రీసుకు యీ భూసంధికి మధ్యనున్న కొరింతు ఆను ప్రధాన పట్టణము పొలిమేరలను మిత్రసేనలు సమీపిస్తున్నవి. జర్మనులు యీ పట్టణాన్ని యిదివరకే ఖాళీచేశారు. ధాదాపు పెలోపానీసెస్-యూపతూ యిప్పుడు మిత్రసేనల ఆక్రమణక్రిందికి వచ్చినట్లు దోచుచున్నది. జర్మనులు కొరింతును వదిలి ఉత్తరపు పీలుపటకు కూడా వ్యవధి తీసుకొనకుండా అతి తొందరతో పారిపోయిరని వార్తలు దెలుపుచున్నవి. పెలోపానీసెస్ పైరుతి భాగంలోని జర్మనులు ట్రిపోలిట్జా అను పట్టణం నుండి ఉపసంహరించినవి.

నాప్లియన్ రేవు మిత్రసేనలకు లోబడిపోయిన కారణంచేత పెలోపానీసెస్‌లో యుండే జర్మనులు యిప్పుడు అక్కడనుండి ఖాళీచేయకపోతే తర్వాత పారిపోవడం కష్టసాధ్యమగును జర్మను సైనికులు కొందరు వెనుక నిలిచి మిత్రసేనల పురోగమనం ఆలస్యపరచటానికి ఏమైనా ప్రతిఘటన నొడగెదరా యనే సంగతి ముందుచూడవలసియున్నది.

రాయిటర్

లండను, అక్టోబరు 8: పశ్చిమాఫ్రికాలో బ్రిటిషు ప్రతినిధి అయిన వైకౌంటు స్వింటను బ్రిటను సివిలు విమానశాఖామంత్రిగా నియమింపబడెను. ప్రత్యేకశాఖ ఏమీలేక మంత్రిగా ఉన్న సర్ జోలిఫ్ సోమల్ ఇన్సూరెన్సు మంత్రిగా నియమింపబడెను. ఈయన పదవి సోమల్ ఇన్సూరెన్సు శాసనము ఆమోదింపబడిన తరువాత స్థానమేర్పడును. ఈ సోమల్ ఇన్సూరెన్సు విధానమునుగురించిన శ్వేతపత్రము చర్చ అయినప్పుడు శాసనరూపమున చట్టమును పార్లమెంటులో ప్రవేశపెట్టెదరు.

తూ. రంగంలో జర్మన్ క్లిష్టస్థితి

లితువేనియాలో సోవియటు విజృంభణ

మాస్కో, అక్టోబరు 8: లిథువేనియాలో పాల్లి పశ్చిమాన అనగా తూర్పు ప్రష్యా సరిహద్దుకు 75 మైళ్ల దూరమందు రష్యనులు మొదలుపెట్టిన కొత్త విజృంభణలో వారు ఎక్కువదూరం పురోగమించినట్లు సోవియటు ప్రకటన దెలిపినది.

1వ బాల్టిక్ రంగం సేనలు, మూడవ వైట్ రష్యారంగం సేనలతోకలిసి పాల్కికి నైరుతి వాయవ్యదిశలందు నాలుగునాళ్లు భీకరముగా పోరాడుతూ శత్రువుయొక్క బలమైన రక్షణలలో చొచ్చుకొనిపోయి వందకిలో మీటర్ల దూరానికి పురోగమించెను. ఈ పురోగమనంలో రష్యనులు శత్రువు యొక్క అనేక బలమైన స్థావరాలను ఆక్రమించుకొని, 2000 పైగా జనావాసములను కట్టుకొన్నారు.

లిథువేనియాలో యీ భారీవిజృంభణ మూలాన జర్మన్ రక్షణశ్రేణి అత్యంత ముఖ్యమైన స్థలములో విచ్ఛేదమైనది.

జర్మనులు కష్టస్థితిలోనున్నారని జర్మన్ సైనికవిలేఖరి అభిప్రాయం

లండను, అక్టోబరు 8: తూర్పురంగంలో ముఖ్యంగా బెల్‌గ్రేడుకు ఉత్తరమునూ తూర్పునూ జర్మనులు కష్టస్థితిలో నున్నారని జర్మన్ వార్తా సంఘపు సైనికవ్యాఖ్యాత కలనల్ వాన్ హామర్ గారు దలిపిరి. ఉత్తర దక్షిణ ప్రాంతాలలో రష్యనులు సాగిస్తున్న ముట్టడులవల్ల జర్మను సేనలకు కొంత ముప్పు ఏర్పడుచున్నదనియు, రష్యనులు బెల్‌గ్రేడుకు 35 మైళ్లు ఉత్తరాన డాన్యూబు, థీస్ నదులు కలిసేచోట మెడు స్థావరాలు ఏర్పరుచుకోగల్గి యున్నారనియు ఆ విలేఖరి సెలవిచ్చెను.

మెమెల్ వార్సాలపట్ల పోరాటం

మెమెల్ తూర్పున, వార్సా ఉత్తరాన యీ దినం గొప్ప యుద్ధాలు జరుగుచున్నవి. నాయూనది పశ్చిమపు ఒడ్డున రష్యనులు కొంతస్థలాన్ని ఆక్రమించారు. వార్సాయొక్క బలమైన రక్షణలలో ఒక చిన్న గండి ఏర్పడియున్నది.

ఫిన్లాండులో పోరాటం

ఉత్తరఫిన్లాండునుండి ఉపసంహరిస్తూ ఉన్న జర్మన్ సేనలపై నాలుగు సోవియటుడివిజనులు దెబ్బతీస్తున్నాయని జర్మన్ వార్తాసంఘం దెలుపుతోంది.

ఉత్తరఫిన్లాండులో జర్మనులతో పోరాడుచున్న ఫిన్నులు బాత్నియా సింగుశాఖకు ఉత్తరంగా కెమి అను పట్టణం పట్టుకొన్నట్లు స్వీడెన్ వార్తాసంఘం దెలుపుచున్నది. అచ్చట జర్మను బలాలు బంధింపబడెను.

బ్రెస్లౌపై విమానదాడి

అనేక సోవియటు విమానాలు శనివారం రాత్రి బ్రెస్లౌపై దాడి సలిపెను. పలు మంటలు ప్రేరేపించెను.

రాయిటరు.

రోడ్లస్కీము

న్యూఢిల్లీ, అక్టోబరు 8: రోడ్లస్కీమును గురించిన అంచనాలను దాదాపు అన్ని రాష్ట్రములు పూర్తిచేసిరనీ, వాటన్నిటినీ అసలు దేశానికంతటికీ సంబంధించిన పెద్ద స్కీముతోచేర్చి, ఏమిముందు అనుజరుపవలసియున్నది అని అవసరము వచ్చినపుడు నిర్ణయించుటకు పరిశీలనగావించుచున్నారు.

భారతదేశము పక్కాహిందూదేశము

ముస్లిములూ, సిక్కులూ, క్రైస్తవులూగూడా హిందువులే

అఖండహిందూస్థాన్ మహాసభ నిర్ణయము

న్యూఢిల్లీ, అక్టోబరు 8: డాక్టరు రాధాకుముదముఖర్జీగారి అధ్యక్షతనాధ్యక్షత్యంలో సమావేశమైన అఖండహిందూస్థాన్ మహాసభవారు నేడు ఈ క్రిందితీర్మానం ఆమోదించారు

"ఈమహాసభవారు భారతదేశంయొక్క అఖండత్వంపైనను, అవిభాజ్యత్వంపైనను అచంచలవిశ్వాసం ప్రకటిస్తూ, ఈ భారతదేశాన్ని ఖండఖండాలుగా చీలదీయడం దేశంమొత్తానికీ, అందలి యావత్తు వర్గాలకూ గూడా మిక్కిలి శ్రేయోహానికరమవుతుంది. కాబట్టి ఎవరు ఏ కారణంతో జాతికంగాని, రాజ్యతంగాని ఈ దేశీయ అఖండత్వాన్ని భంగపరుప యత్నించినా దేశభక్తులైన భారతీయులందరూ సదరు ప్రయత్నాన్ని యావచ్ఛక్తులనూ వినియోగించి ప్రతిఘటించవలెనని దేశభిమానుల నందరినీ గట్టిగా కోరుతున్నాము."

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాక్టరు మూంజీగారు హిందూస్థాన్ హిందువులభూమియనీ, సిక్కులూ, ముస్లిములూ, క్రైస్తవులూ అందరూకూడా హిందువులేననీ చెప్పారు. గాంధీగారు రాజకీయాలను సరిగ్గా అర్థంచేసుకోలేకపోయారనే అభిప్రాయం ఆయన వెల్లడించాడు "గాంధీ ఒక ఆదర్శవాది, అధ్యాత్మవాది మాత్రమే. రాజకీయాలనేవి ముఖ్యంగా ఒకజాతి యింకొకజాతిపట్ల చూపే స్వార్థపరత్వప్రకటనకు మారురూపమే." అని తన అభిప్రాయాన్ని వ్యాఖ్యానించాడు. భారతీయ అఖండత్వం కోసం ఏమి చేయవలసి వచ్చినా సిద్ధమేనంటూ హిందూయువక లోకం కంకణం కట్టుకొన్నదని ప్రకటించాడు. జిన్నాగారి సంఘర్షణకు సమ్మతం చేస్తున్నామనీ, ఆయన సవాలును ఎదిరించి నిలవడానికి హిందువులు తయారుగానే వున్నామనీ చెప్పాడు.

ఈ తీర్మానం పలువురు సమర్థిస్తూ ప్రసంగించిన మీదట ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఉపసంహారవాక్యాలు చెప్పుతూ విడి. సావర్కారుగారు సుమారు ముప్పయి ఏళ్లబట్టి హిందువులు తప్పదారి తొక్కుతూవచ్చారనీ, ఇప్పటికైనా వారు సమార్గంలో పడ్డందుకు తాము హర్షిస్తున్నామనీ ప్రకటించి "నేను 'హిందూస్థాన్' విశ్వాసిని. భారతవర్షంలో నివసించే ప్రతివాడూ హిందువే" అని ముగించారు. కాంగ్రెసు గనక హిందువులకు మేలుచేసే టట్టయితే, హిందువులందరూ తండతండాలుగావచ్చి కాంగ్రెసులో తప్పక చేరిపోతారనికూడా చెప్పారు. "భారతదేశం ఖురాన్ భూమికాదు; గీతా భూమి" అన్నారు. రాష్ట్రీయ హిందూ మహాసభలతో సంప్రతించినమీదట పాకిస్థాన్ ప్రతికూలోద్యమం నడపడానికై ఒక స్థాయిసంఘం ఏర్పాటుచేయనున్నామని ప్రకటిస్తూ సావర్కారుగారు తమ ప్రసంగం చాలించారు.

అకాలీనాయకుల అభయం

అఖండ హిందూస్థాన్ రక్షణ పోరాటంలో హిందువులకు సిక్కులు మనఃపూర్తిగా తోడ్పడతారని ప్రముఖ అకాలీనాయకుడైన ప్రిన్సిపల్ కంగాసింగుగారు అభయమిచ్చారు.

రానున్న పోరాటంలోని ఉరవడినంతా ఎదిరించి నిలవగలిగిన భారతదేశ 'ద్వారపాలకుల' హోదాను సిక్కులకు ఇప్పించమని మాస్టరు తారాసింగుగారు కోరారు. ప్రస్తుత పంజాబురాష్ట్రంలో సిక్కులు ఖడ్గబలంతో జయించిన ప్రాంతంకూడా చేరియున్నది కాబట్టి పంజాబురాష్ట్రాన్ని ముస్లింరాష్ట్రంగా అంగీకరించడానికి ఆయనను రాకరించారు. "పట్టి సంఖ్యాప్రాబల్యం ఉన్నంతమాత్రంచేత్ చాలదు. ఇది సిక్కు గురువుల జన్మించిన పవిత్రభూమి; సిక్కుమతమునకే జన్మభూమి; సిక్కు వీరులు వీరమరణము చెందిన విక్రమభూమి. బ్రిటిషువారు ఈ దేశానికి రాకపూర్వము ఈ రాష్ట్రముపైన పెత్తనము చలాయించిన పెద్దలు సిక్కులే." అని పంజాబు రాష్ట్రంపైన సిక్కులకు గల హక్కును ప్రకటించిరి.

సందేశములు

ఈ మహాసభ విజయాన్ని కోరుతూ దాదాపు 300 సందేశాలు వచ్చాయి. అందులో రైటానరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారి సందేశ మొకటి. ఆదలి ప్రధానవాక్యాలివి:

"దేశాభిమానం పేరుతో కాంగ్రెసువారులకు నేనొక ముఖ్యమైనమాట చెప్ప సాహసిస్తున్నాను. కాంగ్రెసుకన్నా, మహాత్మునికన్నా కూడా జన్మభూమే మహత్తరమైనది. దాని యోగక్షేమాలకే ముప్పువచ్చినప్పుడు స్వపక్షవిధేయతగాని, యోగివంటి తమ నాయకుని మీదిభక్తిప్రపత్తులగాని గమనించనేరారు. అటువంటప్పుడు గమనించవలసినదల్లా మన మన స్వాక్కలే. ఇది మహాత్ముని పట్ల మనం ద్రోహం తలపడం కాజాలదు. ఇది ఒక ఘనమైన నేవక్రింద ఆయన మెచ్చుకొనితీరతాడు"

సర్ సి. పి. రామస్వామయ్యరు, యస్. సి. కేల్కర్, సర్ ఆర్. పి. పరంజపే, డాక్టరు అరండేలు, ఘనశ్యాంసింగ్ గుప్తా, సర్దార్ ఖరక్‌సింగ్, డాక్టరు హేమచంద్రదాస్ వాధ్వానీ, రాజా మహేశ్వరదయాల్, సరిహద్దు రాష్ట్రమంత్రి సర్దార్ ఆరత్ సింగుగార్ల సందేశాలుకూడా వాటిలో ఉన్నాయి.

భారతసైన్యంలోని బ్రిటిషు సైనికులు

హక్కుల విషయమై అశ్రద్ధలేదని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 8: అధికార ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది:—

భారతసైన్యంలో పని చేయుచున్న బ్రిటిషువారి హక్కులను గురించి దురభిప్రాయబద్ధమైన వ్యాఖ్యలు బహుళ దేరినవి. బ్రిటిషు సేనలోనివారికంటె భారతసేనలో ఉన్న బ్రిటిషువారి హక్కులు అశ్రద్ధతో చూడబడుచున్నవని ఈ వ్యాఖ్యల తాత్పర్యము. 1943 లో ఇండియామంత్రిప్రకటనవలనబట్టి భారత సైన్యములో నున్న బ్రిటిషువారికి ఓటింగుహక్కు లుండవని అనుకున్నారు. కాని, భారత సర్వసేనాధిపతి సార్వభౌముని ప్రభుత్వమునకు నివేదించినవిమ్మట, అది అనుకూలముగా మార్చబడినది.

బ్రిటిషుసైన్యమునకు చెందినవారందరికీ విదేశములో పనిచేసిన కాలమునుబట్టి రిపాట్రియేషను హక్కున్నది. అయితే భారతసైన్యానికి చేర్చబడిన బ్రిటిషు ఉద్యోగులు మొదలైనవారికున్న ప్రత్యేకశలవు వీరికుండదు యుద్ధావసరములవల్ల, కాకాపరిమితవల్ల ఈ రెండుతరగతులవారు శలవును ఉపయోగించుకొనడానికి ఒకేసారి సదుపాయము చేయటానికి వీలులేకపోయినది. ప్రస్తుత బర్మాయుద్ధమునుబట్టి యుద్ధగతికి భంగము కలగకుండా అక్కడి బ్రిటిషుసైనికులలో అనేకమందికి శలవు మొదలయిన ఏర్పాటులు చేయడము కష్టమని బోధపడగలదు. కాని అధికారులు దాని విషయమై అత్యంతశ్రద్ధ వహించుచున్నారు. (అ. ప్రె.)

సిక్కు వీరులు వీరమరణము చెందిన విక్రమభూమి. బ్రిటిషువారు ఈ దేశానికి రాకపూర్వము ఈ రాష్ట్రముపైన పెత్తనము చలాయించిన పెద్దలు సిక్కులే." అని పంజాబు రాష్ట్రంపైన సిక్కులకు గల హక్కును ప్రకటించిరి.



సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

అర్థర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

OBITUARY

[illegible]

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

శవగపప్పు సప్లయి.

ఎం అండ్ ఎస్ ఎం. రైల్వే స్టోర్స్ సాధులకు 1944 అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసములలో మంచిరకము శవగపప్పు సప్లయి చేయుటకు మద్రాసు సిటీలోని వర్తకుల నుండి మాత్రమే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. కావలసిన మొత్తము 6,750 యింపీరియల్ మణుగులు. పదరు మొత్తము పైయామాసములమీద మాసము 1కి 2,250 యింపీరియల్ మణుగుల చొప్పున డెలివరీ చేయవలెను.

3. ధర మూడు నెలలకు వర్తించునట్లు నిరకరుగా ఒక్కొక్క యింపీరియల్ మణుగుకు, అమ్మకపుపన్ను, గోనెల ఖరీదు చేర్చి తెలుపవలెను. సరుకు రాయపురంలోని రైల్వే స్టేషనుకు ఉచితముగా డెలివరీ చేయవలెను.

4. సప్లయి చేయబడు శవగపప్పు రకము మచ్చుకుగాను 1/4 పౌడికి తక్కువ కాకుండ దినువ సంతకము చేసినవారికి, టెండరు మునింపు తేదీలోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు 18-10-1944 తేదీ మ॥ 3 గం॥ లకు మూయబడును.

5. ధరావతుక్రిందరు 250/-లు మద్రాసు పోర్టుకోట ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద చెల్లించి వారి ఆఫీసు రసీదును ప్రతి టెండరుతోను జతపరిచి సంపవలెను. యీ సొమ్ము తిరిగి వాపసు యివ్వబడును.

6 గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకు గాను రు 1000/-లకెక్కువకాని డిపాజిటు చెల్లించవలెను. దీనిపై వడ్డీలేదు.

7. తక్కువ టెండరుగాని మరి యేయితర టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకము చేసినవారికి లేదు. మరియు అవసరమైనచో కంట్రాక్టు కొంత భాగమునకే యిచ్చుటకు వారు హక్కుకలిగియున్నారు.

Fark Town, Madras 6 10-44 } Food Controller, M. & S. M. Railway.

లెప్పర్ క్యూర్ (రిజిష్టర్డు)
నరదేహము, బుద్ధి, బార్లి, సుఖరోగాలకు గ్యారంటీ చికిత్స
లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:—గాంధీనగరం, విజయవాడ, పో.బా. 137, మద్రాసు.

బహిష్టు ఏకారణముచేతనైనా నరే 4, 5 మాసములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. చెడుపుచేయదు. బరీదు 2/8. సంతాన నిరోధమునకు "వర్జత" శాస్త్రీయము రు. 3-0-0. శాస్త్రీయము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY, Bhoanipore, Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras.

పాలసుగంధితైలం
నవమోహము, మోహవాడి, మన్మథ, పర్మిలోగ రుచి, కీర్తిగోదులు మొదలగునవాటికి బండించుటలో వజ్రాయుధం. 20 తు॥ బరీదు. 2-8-0 పి. ఓ. 10
పి. శి. వి. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
ముఖ్యమైన బ్రాంచి:—7, కినిమొదలియిక్ స్ట్రీట్, జార్జిటౌన్, పెద్దటాక్ 15 ఎక్కడుగ.

బోత్‌హార్క్ డైమండ్ వర్క్స్
చెన్నపట్నం వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
యజమానులు:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరువిన్నాపల్లి.

WELDING - - - - ELECTRODES
for Best Steel, Mild Steel, Cast Iron and Gas Welding.
BRUSHWARE:
Industrial & Commercial Purposes in 300 varieties.
ENAMELWARE:
Holloware, Hospital Requisites, Electric shades and sign boards.
GLASSWARE:
Chimneys, Tumblers and Globes of all types.
Genuine trade enquiries are cordially invited.
For particulars please apply to Selling Agents:
LIBRA AGENCIES,
Manufacturers' Agents,
2, Bunder Street,
Post Box No. 1233.
MADRAS.
Grams. "MYSILK".

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ నవమి
1944 సం॥అక్టోబరు 10మంగళవారం
మ॥ న రా 12-7 పూర్వ ఉ 8-11 వర్జ్యం సా 4-35 మొ 6-17 రు.
బ॥ దశమి అక్టోబరు 11 బుధవారం
బ॥ దశమి రా 1-6 పూర్వ ప 9-27 వర్జ్యం రా 11-11 మొ 12 54 ప.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ నవమి
మంగళవారము

దీని భావ మేమి?

పండిత నెహ్రూ మొదలైన కాంగ్రెసువర్కింగు కమిటిసభ్యుల ఆరోగ్యాన్నిగురించీ, వారి విడుదలనుగురించీ, ఈనెల 5 తేది కామన్సుసభలో డాల్టన్, సోరన్సెన్ గార్లడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఇండియా కార్యదర్శి ఎమెరీగారిట్లా అన్నారు: 'నేను ప్రత్యేకమైన విచారణలుచేసి తెలుసుకున్నాను. డాక్టరు ఘోషుగారొక్కరు తప్ప, ప్రస్తుతం అహమద్ నగరులో నిర్బంధంలో వుంచబడిన వర్కింగు కమిటి సభ్యులు యావన్మందీ ఆరోగ్యంగా వున్నారు.'

వర్కింగు కమిటీ సభ్యుల విడుదలకు అసమ్మతిని సూచిస్తూ ఎమెరీగారన్న మాటలివి: 'సహాయనిరాకరణ, ప్రతిష్టంభనా విధానాలను త్యజించవలసిందని గత ఫిబ్రవరిమాసంలో రాజప్రతినిధి చేసిన సూచనను వీరు పాటించలేదు. అందుచేత వీరిని వదలిపెట్టటానికి నాకేవిధమైన కారణం కనిపించడం లేదు'

ఎమెరీగారు పార్లమెంటులో పైప్రకటన చేసిన మరునటినాడు, అనగా 6-వ తేదినే, ఆహమద్ నగర్ జైలునుండి వర్కింగు కమిటి సభ్యులలో వొకరైన డాక్టరు సయ్యద్ మహమ్మద్ గారు విడుదల చేయబడినారు. 'అనారోగ్య కారణములను బట్టి సయ్యద్ మహమ్మద్‌గారు బేషరతుగా' విడుదలచేయబడినట్టు అసోసియేటెడు ప్రెస్‌వారు ఆనాడు పత్రికలకు వర్తమానం అంపారు. 7-వ తేది బొంబైలో ఒకానొక పత్రికాలేఖరితో డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు స్వయంగానే, గతించిన పదిరోజులుగా నోట రక్తం కక్కుతున్నామనీ, పిత్తాశయంలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నామనీ, వీటికితోడు తమ పూర్వపు కంటిజబ్బు వుండనేవున్నదనీ చెప్పారు. డాక్టరు సయ్యద్ మహమ్మద్‌గారు చాలా బలహీనంగానూ, జబ్బుగానూ కనిపిస్తున్నారనికూడా వైవిలేఖరి వ్రాశాడు. అయితే, సయ్యద్ మహమ్మద్‌గారిని విడుదల చేయవలసిందిగా జారీ చేయబడిన వుత్తరువులో మాత్రం విడుదలకు కారణం లేవీ వుదహరించబడలేదు.

డాక్టరు సయ్యద్ మహమ్మద్‌గారు అనారోగ్య కారణాల వల్ల విడుదల చేయబడిన విషయం నిజంకాదనీ, వారికి జబ్బుచేయనే లేదనీ అధికారవర్గాల ద్వారా తమకు తెలిసినట్లు తిరిగి 7-వ తేది అసోసియేటెడు ప్రెస్సువారు న్యూఢిల్లీనుంచి మరొకవార్త ప్రకటించారు.

డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు చాలా కాలంగా జబ్బుతో బాధపడుతున్నట్టు ఇంతకు పూర్వం జైలునుంచి వారు తమ కుమారుడికి వ్రాసిన లేఖలను బట్టి ప్రజలకు తెలిసివున్నది. ఆదీగాక, పదిరోజులనుంచీ రక్తం కక్కుతూ, నొప్పితో బాధపడుతున్నామని వారే స్వయంగా పత్రికావిలేఖరితో చెప్పి వున్నారు. ఐనప్పుడు, అనారోగ్య కారణాలవల్ల వారు విడుదల చేయబడిన మాట సరికాదనీ, వారికి జబ్బుచేయనే లేదని ఢిల్లీ అధికారవర్గాలు సూచించడంలో విశేషమేమిటి? డాక్టరు ఘోషుగారొక్కరు తక్క, తక్కిన వర్కింగు కమిటి సభ్యులు యావన్మందీ ఆరోగ్యంగా వున్నారని 'ప్రత్యేక విచారణపై తెలిసికొని' ప్రకటించిన ఇండియా కార్యదర్శిమాటలు రిత్తపోకుండా చేయవుద్దేశమొక్కటే నా ఇందుకు కారణం?

ఇదిట్లా వుండగా, రాజప్రతినిధి సూచనను ఆమోదించనందున వర్కింగు కమిటీ సభ్యులను విడుదల చేసేందుకు తమకు కారణమేమీ కనిపించడం లేదనిగదా, ఎమెరీగారు 5-వ తేదీన కామన్సు సభలో ప్రకటించింది అనారోగ్యం కారణంకాకపోతే, ఆమర్నాడే డా. సయ్యద్ మహమ్మద్‌గారిని విడుదల చేయటానికి ఎమెరీగారికి గాని, ఇండియా ప్రభుత్వంవారికి గాని కనుపించిన ప్రత్యేక కారణాలేవి? సయ్యద్ మహమ్మద్‌గారి విషయంలో వర్తించిన కారణాలు, నిర్బంధంలో వున్న తక్కిన వర్కింగు కమిటీ సభ్యులకు కూడా వర్తించుతవా, వర్తించవా?

ఇదివరలో విడుదల చేయబడిన గాంధిజీగాని, వర్కింగు కమిటీ సభ్యురాలు సరోజినీదేవిగాని అనారోగ్యం చొప్పునే విడుదల చేయబడినట్టు ప్రభుత్వంవారంగీకరించారు. ఏ కారణం లేకుండా, బేషరతుగా విడుదల చేయబడేందుకు డాక్టరు సయ్యదు మహమ్మద్‌గారే మొదటి వారు. ప్రస్తుత పరిస్థితులలో వర్కింగు కమిటీ సభ్యులనిక నిర్బంధంలో వుంచటం అనావశ్యకమూ, అనుచితమూ అని ప్రభుత్వంవారు గుర్తించినట్టు సయ్యద్ మహమ్మద్‌గారి విడుదలను బట్టి ఎంచవచ్చునా? అలా అయితే, డాక్టరు సయ్యద్ మహమ్మద్‌గారిని ఒక్కరినే విడుదలచేసి వూరుకోవడంలో భావ మేమిటి? రేపటి మంగళ, బుధవారాల్లో కామన్సులో ఇండియాసమస్యను గురించి మళ్లీ చర్చ జరుగుతుందనీ, కాంగ్రెసు నేతల విడుదల విషయమై పునరాలోచన జరుగుతుందనీ ఒక వార్త వచ్చింది. ఇంతటనైనా బ్రిటిషు అధికారులకు వివేకోదయం కలిగి, కాంగ్రెసు వారి నందరనూ వెంటనే విడుదల చేయటానికి పూనుకుంటారని ఆశించవచ్చునా?

సెంట్రల్ అసెంబ్లీ సభ్యులు సిద్ధంగా వుండాలి

బొంబై, అక్టోబర్ 8: నవంబరులో న్యూఢిల్లీలో జరుగనున్న అసెంబ్లీ సమావేశానికి హాజరవటానికి ప్రయాణమై సిద్ధంగా వుండవలసిందని కేంద్ర శాసనసభ్యులకు కాంగ్రెసు పార్టీ నాయకుడు భూలాభాయి దేశాయిగారు సభ్యులందరికీ వ్రాశారట. ఈ సుదీర్ఘంలోనే దేశాయిగారు గాంధీజీని, యితరనాయకులను చూస్తారట.

ఆంధ్రవైద్యులసమావేశం

చెన్నపురి, అక్టోబరు 7: డా॥ టి.ఎల్. కాంతారావుగారిట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రపత్రికలో "ఆంధ్ర వైద్యులసమావేశం" తలపులో ఈనెల 10 వ తేదీన జరగనున్నదని ప్రకటించడమయినది. కాని, ఈనాటికీ, వైద్యులందరి అభ్యర్థనలు గౌరవించి వచ్చిన లేఖనుబట్టి 10 వ తేదికాక, 12 వ తేదియని తెలుస్తుంది.

ప్రపంచమహాపురుషులలో ఒకరు

విల్కీ మరణానికి సర్ సప్రూ సంతాపం

చిరస్మరణీయుడని రూజ్‌వెల్టు ప్రశంస

అలహాబాదు, అక్టోబరు 8: సర్ తేజ్‌బహదూర్ సప్రూగారిల్లా చెప్పారు:—విల్కీ గొప్ప అమెరికన్ అవడమే కాదు; ప్రపంచమహాపురుషులలో ఒకడుగా పరిగణించ తగినవాడు. ప్రజాస్వామ్యధర్మానికి ప్రపంచంలోనూ, ముఖ్యంగా ప్రాచ్యఖండాల్లోనూ, చాలా దెబ్బతింది. ఇంతకన్న సన్మిత్రుడూ శక్తివంతుడూ మనకు వుండబోడు. ఒక ప్రపంచం అని ఆయన వ్రాసినపుస్తకాన్ని ఒకసారి కాదు; పదిసార్లు చదివాను. అట్లాంటిపుస్తకం వ్రాయటానికి ఎంతో స్థైర్యం సత్‌హృదయం వుండాలి. ఆయన మరణానికి వారు పీరని లేకుండా అంతా కోల్పోతారు.

'భారతదేశ మిత్రుడు ఒకడు వెళ్లిపోయాడు' ఇదీ న్యూఢిల్లీలో హిందూ మహాసభ నాయకులు చెల్లడించిన అభిప్రాయం. భారతదేశానికి ఒక పెద్ద అండ పడిపోయిందని డా॥ రాధాకుముద ముఖర్జీగారన్నారు. ఆయన మరణం ప్రపంచ శాంతికే నష్టం అని జమ్నాదాస్ మెహతాగారు చెప్పారు. భారతదేశాలపట్ల వారి సానుభూతి ప్రశంసనీయమని, మాస్టర్ తారాసింగ్ చెప్పారు భారత మిత్రుడు ఒకణ్ణి మనం కోల్పోయామని ఖుర్దేగారు శోకించారు.

కాంగ్రెసు కార్యవర్గసంఘ సభ్యుడు డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు విల్కీ అమెరికాకు ఆత్మవంటి వాడనీ, అతని మరణం ఇండియాకు దెబ్బ అనీ అన్నారు. కంఠంలో ప్రాణం వున్నంతవరకూ దాస్యజాతుల పాలిటి ధర్మపీఠుడుగా పోరిన మహాపురుషుడు అని సర్ విజయాగారన్నారు.

రూజ్‌వెల్టు సంతాపం

వాషింగటను, అక్టోబరు 8: రూజ్‌వెల్టు ఈవిధంగా సంతాపం తెలిపాడు: "ఒక అగ్రేసరుడైన అమెరికన్‌గా మన దేశాని కంతకూ విల్కీ చిరస్మరణీయుడు అవుతాడు. తాను చేన్నయినే న్యాయమనీ, ధర్మమనీ నమ్మడోదాన్ని ధైర్యంగా చెప్పేవాడు. ఈ ధైర్యంవల్లనే ఏకాకియైనూడా తనవారికి ఆహితవైనా తనవారు గావించినన్నిర్ణయాల విపరీతపు ప్రశ్నించగల్గాడు. ఇట్లాంటిక్లిష్ట సమయంలో అతని అకాలమరణంవల్ల దేశాని కెంతో నష్టమాటిల్లింది.

జీవిత చరిత్ర

నాన్జేర్లక్రితం రిపబ్లికన్ అభ్యర్థిగ అమెరికా అధ్యక్షస్థానానికి విల్కీ నిలబడిన నాటినుంచీ ఆయన పేరు జగద్విఖ్యాతి గాంచింది అంతవరకూ రాజకీయాల్లోకి రావటానికి అతనికి ఇష్టం లేకపోయింది. పైగా పార్టీనాయకులు అతనంటే ఒక అనామానంతో మెలగేవారు. విల్కీ పితామహులు 1845 జర్మనీలో లిబరల్ విప్లవం విఫలమయ్యాక అమెరికాకు పారిపోయివచ్చారు 1892 సం॥లో ఆయన ఇండియానాలో ఎల్వుడ్ అనే చోట జన్మించాడు. ఇతనితండ్రి ఏనో సామాన్య ఆస్తిసంపాదించాడు. 1893 లో ఆ కాస్తానూడా పోగొట్టుకున్నాడు అందువల్ల స్వయం కృషివల్లే విల్కీ చదువు సాగించవలసివచ్చింది. ఆయనే గాకుండా, ఆయనతల్లీ భార్యాగూడా న్యాయశాస్త్రంలో పట్టంపొందారు. 1914 ప్రపంచమహాయుద్ధంలో అమెరికన్ ఫిరంగిదళంతో ఫ్రాన్సులో కెప్టెన్‌గా పనిచేసి, తరవాత ఆర్కాన్, ఓక్లాహోలలో ప్రాక్టీస్ సాగించాడు. 1933 లో కామన్వెల్తు కార్పొరేషను పబ్లిక్ యూటిలిటీ కంపెనీ పెద్ద అయ్యాడు కాని అతడెన్నడూ పెద్దవ్యాపారి కాలేదు. ఆర్థికనియంతల చేతుల్లో కీల్బొమ్మ కాలేదు. 1940 ఎన్నికప్రచారోద్యమలలో ఒక్క యుద్ధంలో దిగటం తప్ప మిత్రాసాధ్యమైన సహాయం ఎంతైనా చెయ్యవలసిందని రూజ్‌వెల్టుకన్న ఎలుగెత్తిచాటాడు.

1942 లో దూరప్రాచ్యంలోనూ రష్యాలోనూ అమెరికా ఏంచేస్తో దీ చెప్పటానికి రూజ్‌వెల్టు స్వంత ప్రతినిధిగా వెళ్లాడు. మాస్కోలో స్టాలిన్‌నూ, మాట్లాడునూ చూశాడు. నైనా వచ్చి చాంగ్-కై-షేక్‌ను చూచాడు. న్యాయమూ ధర్మమూ అతడు అవసరతమూ అభిలషిస్తూవుండేవాడు. పేదవాడిస్వేచ్ఛ, హక్కులరక్షణ-ఇవే అతని జీవితమంత్రం.

కరువు విచారణ సంఘం

మదరాసు, అక్టోబరు 9: భారత కరువు విచారణ సంఘంవారు సర్ జాన్‌వుడు హెడ్ అధ్యక్షతను నేడదయం మదరాసులో విచారణప్రారంభించిరి. నిలిచి నష్టయిసు కమిషను స్కాట్ బ్రౌన్, రిటైర్డు బోర్డు సభ్యులు డి.సుబ్బరాయలు నేడు విచారించి, మదరాసులో ఆహారం చాలనందుకు చేసిన ఏర్పాటులను గూర్చి తెలుసుకొనిరి.

నేడు మధ్యాహ్నం సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారిని విచారింతురు.

అరబ్ లీగ్ సంస్థాపన

అలెగ్జాండ్రియా సమావేశ నిర్ణయాలు

అలెగ్జాండ్రియా, అక్టోబరు 8: అరబ్ రాజ్య ప్రతినిధుల సమావేశం ఇవాళ గూడా మూడుగంటలు చర్చ జరిగినమీదట ముగిసింది. వివిధ ప్రతినిధులు చెప్పేదాన్ని బట్టి చూస్తే చాలావరకు సభ జయప్రదంగానే జరిగిందని చెప్పవచ్చు. పాలస్తీనా సమస్యపై అంతా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈజిప్టు న్యాయమంత్రి సూచించిన అరబ్‌రాజ్యాలన్నిటిలో ఏకవిధ శాసనవిధానాన్ని సభవారు త్రోసివేశారు. ఏకీకరణశాసనాలు చర్చింపబడలేదు.

అనుకున్నదానికంటె సభ బాగానే జరిగిందనీ, అరబ్‌రాజ్యాలు అంతర్జాతీయ హోదాను సంపాదించినందువల్ల యితర రాజ్యాలకు తమను నిర్లక్ష్యం చెయ్యటానికి వీలులేదని లెబనాన్ ప్రధాని చెప్పాడు. మా కృషివల్ల అరబ్ రాజ్య సమాఖ్య సాధించి తీరగలమనటానికి మంచి ఆధారం వున్నదని సిరియా ప్రధాని ఆశించాడు. మా సంప్రదింపుల ఫలితంగా పాలస్తీనా అరబ్బులకు రక్షణ ఏర్పడగలదనీ, వారికేమి అపకారం జరిగినా మాకే చేసినట్లు తెలుసుకోవాలని ట్రాన్స్‌జార్డన్ ప్రధాని హెచ్చరించాడు.

గత పక్షంలో అరబ్‌రాజ్యాల ప్రతినిధులు 8 సమావేశాలు జరిపారు యెమెన్ ఇమామ్, ఇబన్‌సాద్‌రాజుల రాయబారులు రావటంవల్ల సభ ఇంతకాలం ఆలస్యమైంది రెండు సమావేశాల్లో పాలస్తీనా సమస్యనే చర్చించారట. మధ్యప్రాచ్యాలో బృహత్ సిరియా స్కీమును సభవారు చాలా ఆక్షేపించారు

సిరియా లెబనాన్‌లు మరు దాతోసంబంధం లేదు బాహాటంగా ప్రకటించినయి. సభలో ప్రతిపాదనను చర్చించారో తదోకాని, సిరియా, ఇరాక్‌లు లెబనాన్‌ను మింగడానికి పన్నగడ పన్నినట్టున్నదని అంటున్నారు. అది నిజంకాదు. అల్లా ఎన్నిటికీ జరగదు. ఇరు రాజ్యాల ప్రధానుల సమక్షంలోనే నేనీమాటలు చెబుతున్నానని లెబనాన్ ప్రధాని చెప్పాడు.

నిర్ణయాలు

అరబ్ లీగు స్థాపనకు అంగీకరిస్తూ ఒక ఒడంబడికపై ప్రతినిధులంతా సంతకాలు పెట్టారు. ఈ సంధిపరతులు విదేశవ్యవహారాలు, ఆర్థికవిషయాలు, న్యాయశాస్త్రాధివ్యమున్నగునాటికి సంబంధించివున్నయి యెమెన్, సాదీ అరేబియా ప్రతినిధులు వారి రాజుల అనుమతి తీసుకొననిదే వంతకం చెయ్యజాలదేహించారు, ఒక 15రోజులుగా మధ్యప్రాచ్యం తన సమస్యలో తాను నిమగ్నంకాగా ప్రపంచ దృష్టి యావత్తూ అలెగ్జాండ్రియాపై నిమగ్నమైంది మొదటి సమావేశంకన్న ద్వితీయ సమావేశంలో దీనిశోభ స్పష్టంగా కనిపించింది. మళ్లీ రెండుసెలల్లో అరబ్ కాంగ్రెసు సమావేశమయ్యేదాకా వారి ప్రణాళికలేమో తెలియరావు సిరియా, లెబనాన్ ప్రధానులు ముఖ్యంగానూ, ఇతర ప్రధానులనూడా సమావేశ సంప్రదింపుల నిర్గమాన్నికూడా తమ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోటానికి మళ్లీ కాంగ్రెసు జరిగే లోపల మా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటాం. మా మధ్యన సామ్రాజ్యకాంక్షలు బట్టలు వుండటమే మాకు చిక్కుగావుంది. ఈ సభలో మా దేశం పాల్గొనకుండా చెయ్యాలనికూడా వారు ప్రయత్నించారు' అని లెబనాన్ ప్రధాని ప్రయాణమౌతూ చెప్పాడు.

వాల్చెరను లంకకు వారధికట్టల విచ్ఛేదము

టిల్బర్గు జంక్షను మిత్రసేనలు ఆవరిస్తున్నాయి

లండన్, అక్టోబరు 8: జనరలు ఈసెనహోవరుగారు నేడు ప్రకటించిన యుద్ధవార్తలనుబట్టి హాలెండులోని మిత్రసేనలు మెల్సుదీ ముఖద్వారమునుండి ఆ నదియొక్క దక్షిణతీరమువద్దకు ముందుకుపోతూ ఉన్నాయి. ఈ మిత్రసేనలు లిమొపాల్టు కాల్వవద్ద ఇదివరకే ఒకరేవుస్థలాన్ని ఆక్రమించుకొని అక్కడినుంచి ముందునడక సాగిస్తున్నాయి.

నిన్నటిదినం మిత్రవిమానాలు, వాల్చెరను లంకచుట్టూ ఉన్న వారధికట్టలమీద తీవ్రంగా బాంబులువేసి మరొకచోట ఆ వారధికట్టను బాగా ధ్వంసించాయి. సముద్రపట్టంకంటె పల్లంగా ఉండే లంక చుట్టూ ప్రాకారంవలె నిర్మింపబడిన ఈ వారధికట్ట ధ్వంసింపబడగానే సముద్రజలం ఆ లంకలోనికి బ్రహ్మాండంగా ప్రవహిస్తోంది. ఆ లంక సముద్రంలో అంతర్ధానమైపోతున్నది.

నీటమునిగిపోయిన వాల్చెరను లంకకు పోయేమంతెన మార్గానికి 2,000 గజాల దూరంలో యున్న హూగర్ హేడ్ అనే గ్రామానికి చేరింది. శనివారం సాయంకాలంనాటికే సముద్రజలం ఒక అరమైలు దూరంలోనికి పోయింది. అక్కడ జర్మనుసేనల వశంలోఉన్న ఒక కోటచుట్టూ జలమయమైపోయింది. నేటిరాత్రి వచ్చిన వార్తలనుబట్టి ఆంట్వర్పుకు వాయవ్యంగాఉన్న హూగర్ హేడ్ గ్రామంనుంచి ఇంకారెండు మైళ్లు ముందుకు కెనడా సేన పోవడంవల్ల వాల్చెరను లంకకుపోయే మంతెన కెనడాసేనకు స్వాధీనమైపోయింది. కాని గతరాత్రి జర్మనులు ఇంకా కెనడా సేనలపై మరఫిరంగులను కాలుస్తూనే ఉన్నారు. జర్మను గస్తీసేనకూడా కొంత కెనడా సైన్యపు మకాములలోనికి చొచ్చుకొని వచ్చింది. జర్మనులు యీవిధంగా లిమొపాల్టుకాల్వ దక్షిణతీరం సంపాదించిన కెనడా సేనలు ఎక్కువగా ఒత్తిడి కలుగజేయడంవల్ల కెనడాసేనలకు స్థానబలిమిపల్లబడింది లిమొపాల్టు కాల్వకు దక్షిణ భాగంమీద జర్మనులు ఫిరంగులు బాగుచేసి కాలుస్తున్నారు కాని, కెనడా సైన్యం ఇంకా పటిష్ఠమవంతెనలతోనే ఆ కాల్వను దాటుతోంది.

జర్మన్ సైన్యబలం

ఇక్కడ జరలు దూటుగా మెరీగారి సేనాధిపత్యం క్రింద యుద్ధం చేస్తున్న యావత్తు మిత్రసేనకు జర్మను చెప్పుటకు ఫీల్డు మార్షలు మాడెలు అనే జర్మనుసేనాపతి క్రింద 1½ లక్ష జర్మను సైన్యం వుంది 9 కాల్బలదళములు నూనూ 5 టాంకుదళములున్నూ ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే హాలెండులోనుంచి జర్మనీలోనికి బ్రిటిషు సేనలున్నూ, కెనడా సేనలున్నూ చొచ్చుకొని పోవాలంటే యీ సంవత్సరాంతంవరకు చాలా తీవ్రపోరాటం యింకా ముందువచ్చేటట్టుగానే కన్పిస్తోంది.

టిల్బర్గు జంక్షను దిగ్బంధన

అనేక రస్తాలకు రహదారీ మార్గాలకు జంక్షనుగా ఉన్న టిల్బర్గు నగరాన్ని నలువైపులనుండీ చుట్టుముట్టటకు బ్రిటిషు సేనలున్నూ పోలెండు సేనలున్నూ శీఘ్రంగా సమీపించి ఆనగరాన్ని ఆవరిస్తోంది. ప్రోవలో జర్మనుల తిరుగుబాటులను నివారణకు తరిమివేసి జర్మనులకు చాలా నష్టములు కలుగజేస్తున్నాయి.

నిజ్మెగెనకు ఉత్తరంగా ఒకచోట జర్మనులు తిరుగుబాటు చేయగా బ్రిటిషు రెండోసైన్యంతో కలిసి పనిచేయుచున్న అమెరికను ఆకాశమోసులు జర్మనులను నివారణకు తరిమివేసారు. ఆ పోరాటంలో 200 మంది జర్మనులు హతులైనారు.

ఆగాఖాన్ పునర్వివాహం

బొంబాయి, అక్టోబరు 8: ఆగాఖాన్‌గారు, మెడిమోనెస్లీ నట్టే వెబ్రోన్సీ అను ఫ్రెంచి పడతిని సోమవారం ఉదయం జనీవాలో మతాచార పద్ధతులపైన పాణిగ్రహణం చేసుకుంటారు.

ఆగాఖాన్‌గారికి యిది తృతీయ వివాహము. వధువు పరాసుపతి 1930సం॥లో జరిగిన పోటీలో యీమె ఫ్రాన్సు దేశంలోని స్త్రీల దరిలో అందగత్తెగ నిర్ణయింపబడెను.

మెడిమొనెస్లీ ఆంగ్లో కారన్ అను (పరాసుస్త్రీ) రెండవ భార్యకు కొలదిమాసాలక్రితమే విడాకులు యిచ్చారు. ఆగాఖాన్‌గారి ప్రథమ భార్య ప్రిన్సెస్ దిసి ఇటలీదేశస్థురాలు. ఈమెకు యిద్దరు బిడ్డలుపుట్టారు. ప్రథమ సుతాంపైరంగానే పాయింది. రెండవ బిడ్డ ప్రిన్స్ అలీఖాన్.

ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యాలవృద్ధి

మదరాసు, అక్టోబరు 9: మదరాసుప్రభుత్వమువారు తమ ఉద్యోగులకు యిస్తున్న కరువు భత్యాల పేరుమీద యుద్ధపు అలవెన్సు అని మార్చి కేంద్రప్రభుత్వం వారు యిచ్చే వలె ప్రకటించిన రేట్లు (10%) యిచ్చునట్లు ఉత్తరువు చేసిరి. కేంద్ర ప్రభుత్వం వారు గజిటెడు ఆఫీసరులకు కనీసపు రేటు నిర్ణయించిరి. రాష్ట్ర ప్రభుత్వంగారు అట్లు నిర్ణయించలేదు. దీనివల్ల ఉద్యోగులకు యిపుడున్న రేటుకాని, క్రొత్త రేటుగాని ఏది ఎక్కువవుంటే అది యివ్వబడును.

దత్తమండలాలు సహకార విచారణ సంఘం

యమ్మిగనూరు, అక్టోబరు 8: దత్తమండలాలందు సహకారోద్యమం గూర్చి విచారింప ప్రభుత్వంవారు 5 లేక 6 గురు సభ్యులతో నొక సంఘమును నియమించారని తెలియుచున్నది. సర్ యస్. గోపాలస్వామయ్యంగారు అధ్యక్షులుగను, డ. మండలాల డెవలపుమెంటు బోర్డు సభ్యులొకరును, రాష్ట్రసహకారసంఘాధ్యక్షులును, ఒక బాంకింగునిపుణుడును సభ్యులుగ నియమింపబడుదురని తెలియుచున్నది.

మద్రాసులో కాంగ్రెస్‌సభ్యుల చేర్పించటం

బొంబాయి మేయరు లేఖ

చెన్నపురి, అక్టోబరు 9: మద్రాసు ఆంధ్ర జిల్లా కాంగ్రెసుసంఘ మాజీ కార్యదర్శి శ్రీ కట్టా రాఘవాచారిగారు మద్రాసులో కాంగ్రెసు సభ్యులచేర్పించు విషయమై 25 వ తేదీన వ్రాసినలేఖను పురస్కరించుకొని బొంబాయి మేయరు నాగిందాస్ మాస్టర్‌గారు ఈవిధంగా వ్రాశారు: "బొంబాయిలో మా సంస్థంభం ఇతర రాష్ట్రీయులలోనివారికి కూడా ఉత్సాహం కలిగిస్తున్నందుకు సేవ్యమతోషిస్తున్నాను. కాంగ్రెసు నిత్యకృత్య వ్యవహారాలు సాగించవలసిందేనని మహాత్ముడు బాహాటంగా చెప్పియున్న సంగతి దేశానికంతా తెలిసిన సంగతే. కాంగ్రెసు సభ్యులను చేర్పించటం నిత్యకృత్యాల్లో ఒకటి. పైన చెప్పినదానికి మించి మహాత్ముడు ప్రత్యేక వుత్తర్వులుగాని సూచనలుగాని ఇచ్చియుండలేదు. సభ్యులను చేర్పించడం మామూలుగా జరగవలసిన విషయమే కాబట్టి అవశ్యమూ అవలంబించబడివున్నది.

ఇందు విషయమై ప్రత్యేక ఉత్తర్వులేవీ దుర్గల మామూలుకద్దతే అవలంబించవచ్చు. మీరు నిశ్చింతగా, జయప్రదంగా కాగాక'

మద్రాసులో బాడ్మింటన్ పందెములు

మచిలీపట్నపు టీము విజయం

ట్రయంఫ్‌క్లబ్బువారి ఆధ్వర్యమున ఇచ్చట జరిగిన బాడ్మింటన్ పందెములలో మచిలీపట్నము పోర్టు సారిది మెమోరియల్ టీము వారికి ఉదయం సెమి ఫైనల్సులో తంజావూరు ఎక్సెల్సియర్స్ (రాజగోపాల్ టీము) మీద రెండు సెట్లుల్లో (29-24, 29-24) గెలిచి సాయంత్రము ఫైనల్సులో పాలక టీమ్ గ్రాస్సురి క్రియేటివ్ క్లబ్బువారు (మద్రాసు) వారిపై 2 సెట్లులో (29-27, 29-14, జయించిరి. శ్రీ పి. నరసింహం ఐ.సి.యస్. గారు గెలిచినవారికి బంగారుపతకములు బహూకరించిరి. మచిలీపట్నము టీమ్ అతి చురుకుగా ఆడి మంచి పేరు గడించినది. శ్రీ ప్రసంగి నాగేశ్వరరావు జమ్ములమడక పిచ్చయ్య, అన్నా బత్తుల సత్యం, చింతారామారావు, నడూరి నరసింహారావుగార్లు పార్థసారథి మెమోరియల్ తరఫున ఆడిరి. వీరి గౌరవార్థము ప్రతిభా పిక్చర్సు డైరెక్టరు శ్రీ ఘంటసాల బలరామయ్యగారు నేటి సాయంత్రం విందుచేసిరి.

పారిశ్రామిక, నాయకులతో జపానుప్రధాని సంప్రతింపు

లండను, అక్టోబరు 8: నేడు (ఆదివారం) జపాను వార్తాసంఘం యిట్లు ప్రకటించింది: జపానుప్రధాని, నిన్న రాత్రి జపానులోని పారిశ్రామిక, ఆర్థికనాయకులను పిలిపించి, జపాను క్యాబినెట్‌తో సభ జరిపారు. ప్రస్తుతం జపానును ఎదుర్కొన్న ఆర్థిక, పారిశ్రామిక సమస్యలను గురించి పరస్పర అభిప్రాయాలను తెల్పుకున్నారు.

నెల్లూరు వరకునికి శిక్ష ఆస్పిలులో తీర్పు

నెల్లూరు, అక్టోబరు 8: శ్రీ బచ్చు బోడి లింగంకట్టిగారు, (నర్సు అండ్ కో) గోడౌనును అధికలాభం సంపాదించుటకై యుద్ధావసరపు అమ్మ

శ్రీకాకుళం తుపాను నిధి పంపకము

వసతి గృహాల ఏర్పాటు

శ్రీకాకుళం: అక్టోబరు 6: 5-10-44 తేదీ సాయంత్రం శ్రీకాకుళం టవున్ హాలులో శ్రీకాకుళం తుపానుబాధా నివారణ సంఘం వారు శ్రీ॥ కోకా అప్పారావు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై కమిటీ వర్కింగ్ సెక్రటరీగారు తయారు చేసిన రిపోర్టును యేకగ్రీవముగా ఆమోదించిరి.

కార్యదర్శి నివేదిక

కార్యదర్శి నివేదికలోని ముఖ్య భాగాలు ఈ దిగువ ప్రకటింపబడినవి.

ప్రభుత్వమువారు యిచ్చిన గ్రాంటులో రు 3850/-ల బియ్యము సంచులకు ఖర్చు పెట్టబడెను. సుమారు 200 బస్తాల బియ్యము సముద్రపు కోస్తాలలో ఉన్న బాధితులకు పంచబడెను. అనిగాక సవరజాతి జనులకు కూడా పాతిపట్నం భాలూకాలో పంచి పెట్టబడెను. సమీప గ్రామములకుగాను రు 1800/-లు 182 కి॥ పంచిపెట్టబడెను. కమిటీవారు బియ్యము నిమిత్తము చేసిన గ్రాంటు రు 7500/-లలో రు 1600/-లు పాలకులకుగా, నరసన్నపేట ఫిర్కాలకు పంచిపెట్టబడెను. ఇంకను 150 మణుగుల బియ్యము నందు లక్ష్మీపురం చుట్టు ప్రక్కల గ్రామాలకు పంచిపెట్టవలసి యున్నది.

ఉచిత భోజనశాలలు - వసతిగృహాలు

సముద్రపు కోస్తా గ్రామములలోనూ యితరగ్రామములలోను దిక్కుమాలిన వారు, బాధితులు యాచనకు తండోపతండములుగ బయలుదేరిరి. ఇటువంటి యాచకులు సముద్రపు ప్రాంతపు మలేరియా జ్వరము, మొదలగు వ్యాధులవలన పని పాట్లు చేసుకోలేని స్థితి నొందిరి.

శ్రీకూర్మంలో మొట్టమొదట ఉచిత భోజనగృహము యేర్పాటుకాబడెను నరసన్నపేటలో స్థానిక ప్రముఖుల చందాలతో 24-9-44 తేదీ భోజనవసతిగృహము ఆరంభించితిమి. ఈ సంవత్సరమునకు రూ 5000/- ఖర్చు చేయ తీర్మానింపబడెను. శింగుపురం, తిలారు, కోటబొమ్మాళీలలో సెప్టెంబరు ఆఖరువారంలో వసతిభోజన గృహాలు స్థాపించబడెను. ఇట్టివి లెక్కలి, సోంపేటతాలూకాలలో యేర్పాటుకాబడెను. వీటినిమిత్తం కృషిచేసిన జి. ఫీమ శంకరం గారిని ప్రశంసించవలసియున్నది. శ్రీకాకుళంలో 2-9-44 తేదీన స్థాపించబడిన ఉచితభోజనవసతిగృహము 55 మందితో సాగుచున్నది. దీనిని విశాఖపట్నంజిల్లా కలెక్టరు, జిల్లా మెడికలు ఆఫీసరుగారు తనిఖీచేసి చక్కగా యీ భోజన వసతిగృహాన్ని నడుపుచున్నారని ప్రశంసించిరి శ్రీకాకుళం మార్కెట్టు సంఘం రు 500/- లు, బట్టలవర్తక సంఘం రు 400/-లు, సి మాహాలువారు రు 100/-లు విరాళములిచ్చిరి. ఈ వసతిగృహాన్ని శాశ్వతముగా శ్రీకాకుళంలో నిలుపుటకుకూడా ఉద్దేశించుచున్నారు. శ్రీకూర్మం చుట్టు ప్రక్కల 30 గ్రామాలనుండి వచ్చుచున్న 140 మంది బాధితులకు నిత్యము ఒకసారి భోజనము పెట్టబడుచున్నది

చిరుగుపల్లి తాలూకాలోని బాధితులకు యీ కమిటీవారు శాంక్షనుచేసిన రు 1500/- లు విజయనగరం సబ్ కలక్టరు వారికి పంపగా బాధితులలో అర్హులగు వారికి బట్టలు పంచిపెట్టబడెను.

గ్రాంటులు

శ్రీకాకుళం పైక్లోన్ రిలీఫ్ కమిటీవారు తమ నిధినుండి సముద్రపు కోస్తా గ్రామములలో బియ్యంపంపకం నిమిత్తము రు 7500/-లు ప్రత్యేకించిరి. అదిగాక ప్రభుత్వంవారు గ్రాంటు చేసిన రు 6000/-లలో రు 4000/-లు బియ్యమును తుపాను బాధితులకు పంచుటకు మిగత రు 2000/-లు నగదుగా బాధితులకు గృహనిర్మాణం నిమిత్తము క్రయసహాయ మొసంగుటకును శ్రీకాకుళం లీలల వసతి భోజన గృహము స్థాపించుటకు రు 1500/-లు శాంక్షన్ చేసిరి. ఈ రు 1500/-లు గాక వసూలు కావలసియున్న మొత్తమునుకూడ ఈ వసతిగృహము నిమిత్తము ఖర్చుచేయుటకు తీర్మానింపబడెను.

కలెక్టరుగారి పిలుపు

పిమ్మట కమిటీసభ్యులకు శ్రీకాకుళం సబ్‌కలక్టరు శ్రీ పేర్. ఐ. సి యస్. గారు యీ డివిజన్‌లో వివిధతాలూకాలలో యీ తుపాను బాధనివారణసంఘం వారే ఉచిత భోజనాలను, వీదులవసతి గృహాలను నడుపవలసిన అగత్యమునుగూర్చి జెప్పిరి.

తీర్మానాలు

ఉత్తరకోస్తాజిల్లాలోనున్న వివిధతాలూకాలలో యిప్పుడు తెరువబడిన వీదులవసతి గృహాలను ఉచిత భోజనమొసగు కేంద్రములను ఆయాతాలూకాలలోని ఉపతాసిల్దారులయొక్కయు, రెవెన్యూ అధికారులయొక్కయు సహాయాదరములతో నిర్వహించుటకును అవసరమైన యితర కేంద్రములలోనూ వసతి గృహాలలోను, ఉచితభోజన కేంద్రాలను యేర్పాటుచేయుటకును, స్థానికముగా పని చేయుచున్న కమిటీలనుయీ కేంద్రకమిటీకి వుపసంఘాలుగా యేర్పాటుచేయుటకును, 6 తాలూకాలలోను వున్న తహసీల్దార్లను యీ కమిటీకి సభ్యులుగా కలుపుకొనుటకును, 6-11-44 లగాయతు 1-11-44 వరకు ఈ తుపానుబాధా నివారణ సంఘపు ఖర్చు జెప్పులను తగిన ఆడిటర్‌చే ఆడిట్ చేయుటకును, యీ జిల్లాలోని వీదల కాపారవసతులకుగా ఏ జిల్లాలోని ప్రజలకు యితరులకు కిజ్జపు పంపుటకును తీర్మానములు గావింపబడెను.

మార్కాపురంలో బియ్యం కరవు

మార్కాపురం, అక్టోబరు 5: ఈ పట్టణంలో కేవలం వీదులు స్థానిక పలకల కాన్వాలలో పనిచేయు కూలీలు, నిరుద్యోగులు, బియ్యందొరకక చాలా అవస్థలు లోనగుచున్నారు. మొదటనుండి యీ పురజనులు, కూలీలు సహాయ్యులవకు అలవడినవారే-కోపరేటివ్ స్టోరులకు బియ్యము సప్లయి అయినను, తగినంత లేకను, గత రెండు సంవత్సరములుగా కొన్నికీడ వానకారు పంటలేకపోవుటచేతను, యీ కరవవస్థకు కారణమైనది యిట్టిస్థితిలో ప్రభుత్వమువారు తగిన చర్యనైకొని వలసినంత కోటాను సప్లయిచేయని యెడల పరిస్థితులు విషమించునేమో యని భీతి హృదయ నున్నది.

5 పట్టణంగా యీ పూరులో అన్న సత్రము నిర్వహించుచున్న భారతుల వెంకటకృష్ణయ్యగారు ఒంటరిగా ఆ కార్యము నిర్వహింపలేకున్నారు. కనక వారికి తోడ్పడుటకు తాలూకా బ్రాహ్మణులంతా సభచేసి ఒక సహాయసంఘమును నియమించిరి.

బల్లారి స్టోర్సు

అక్టోబరు 7: ప్రస్తుతము బళ్ళారి సెంట్రలు కో-ఆపరేటివు స్టోర్సును తీసివేయుట సంకల్పమును ప్రభుత్వమువారు మార్చుకొనిరని తెలియుచున్నది. (స్వ. వి.)

చేరు బియ్యం 6 గురికి

బందరులో అన్నం పొరట

బందరు, అక్టోబరు 6: కృష్ణాజిల్లా ఆంధ్ర విద్యార్థి సమితి శ్రీరంగాచార్యులుగారు యిట్లు వ్రాయుచున్నారు:—

అధికపంట జిల్లాలో పేర్కొనబడిన కృష్ణాజిల్లా ముఖ్యపట్టణము బందరు భోజన హోటళ్లలోనే అన్నము కొలత ప్రకారము పెట్టబడుచున్నది. 1 శేరు బియ్యం 6 గురకు పెట్టవలసినదిగా ఆర్డరు వచ్చియున్నందున శేరులో 6 వ వంతు అన్నము సరిపడు ఒకపాత్ర కొలపాత్రగా నిర్ణయించి ఆ ప్రకారము ప్రతివారలకు పెట్టుచున్నారు. డబ్బు యిచ్చినా అంతకంటె ఎక్కువ పెట్టరు. ఈ ప్రకారముగా పెట్టిన అన్నము ఎక్కువమందికి సరిపడదు. ముఖ్యముగా నెలవారిగా తిరువారలకు మరీ ఇబ్బందిగా నున్నది. అవసరమైన విడివిడిగా రెండుసార్లు రెండు హోటళ్లలో (రహస్యముగా హోటళ్లవారికి తెలియకుండా) తినవలసివచ్చుచున్నది. ఈ శేరు బియ్యం 6 గురకు అను నియమము హోటళ్లవారికే గాని ప్రయివేటు వ్యక్తులకు మరల మనిషికి పూటకు ½ శేరు యిచ్చుచున్నారు.

కొన అధికారులు శేరు ఆరు గురికి పెట్టవలసిన ఆర్డరు ఉపసంహరించుకొని ఒకడులాగునే ఏర్పాటు చేయగలందులకున్నూ హోటళ్ల యజమానులు యీ లోపుగా ఫలహారములు అడిగిన వారికి వారలచేత సంతకములు పెట్టించుకొని రెండుచీట్లు భోజనము పెట్టవలసినదిగాను కోరుచున్నాను.

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల సభ

నిడుదవోలు, అక్టోబరు 6: 14-10-44 వ తేదీన ఆంధ్రరాష్ట్రధాన్యం ఉత్పత్తిదార్ల సభ నిడుదవోలులో జరుగనున్నది. సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నవి. సభకు వచ్చిన దూరప్రాంతాల రైతులకు భోజనవసతులు ఏర్పాటు చేయుటకు ధనం వసూలు చేస్తున్నారు. శ్రీయుత పాములపాటి బుచ్చినాయుడుగారు అధ్యక్షతను ఆహ్వానసంఘం ఏర్పాటయింది. దాదాపు 50 మంది ఆంధ్రదేశములో పేరెన్నికగన్న వివిధపార్టీల నాయకులకు ఆహ్వానాలు పంపించబడినాయి. ఈ ప్రాంతాల రైతులు సభనుగురించి అత్యంత ఉత్సాహము చూపుచున్నారు. సభకు వేలకొలది రైతులు వస్తారని తెలుస్తూవుంది

సవరణ

అక్టోబరు 4 వ తేదీ "ఆంధ్రపత్రిక" లో "కర్నూలు జిల్లా ప్రజల ఇబ్బందులు" అను శీర్షికక్రింద ప్రకటింపబడిన వ్యాసములో మూడవ విభాగములో ఆఖరున "జిల్లా కలెక్టరుగారు పై ధూములలో రూపాయికి 6 అణాలు పంటయున్నచో వీటిని వదలివేయబడును"వనిరి అని యున్నది దీనిని చదివినవారికి కలెక్టరుగారు ఉత్తరువులు యిచ్చినట్లు అర్థమిచ్చుచున్నది. యిది పొరపాటు అనీ "వదలివేయవచ్చునా" అని అభిప్రాయమును తెలిపి సమావేశమునకు వచ్చియుండిన రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లను రిపోర్టును పంపమనిరి.

ధాన్యం లెక్కలు

ధర్మవరం, అక్టోబరు 8: ప్రభుత్వమువారి తాలూకాలో గ్రామకరణముల ద్వారా ధాన్యపు నిలువను దెలిసికొనుటకై యిప్పుడు లెక్కలు తయారు చేయించుచున్నారు. రాగులు, జొన్నలు, తలకొక ½ శేరువంతునను, తక్కిన ధాన్యము తలకొక శేరు వంతునను (దినమునకు) పోగా రైతులవద్ద ధాన్య మెంతనిలుచునో తెలియుట యీలెక్కల ముఖ్యోద్దేశమని యును, కరణముల లెక్కలకు రైతుల నిలవలకు సరిపోవలెననియు ప్రభుత్వోద్దేశమట. కాని యీ ప్రాంతమున రాగులు, జొన్నలు దినమున కొక్కనికి కనీసము శేరైనను కావలెను. కాన గవర్నమెంటువారి తీసివేత ప్రకారము లెక్కలు తయారుచేసిన ఆలెక్కలకు నిలువకు సరిపోవుట యసంభవమని గ్రామోద్యోగు లభిప్రాయపడుచున్నారు.

చావు

ధర్మవరము, అక్టోబరు 8: ఈతాలూకా జ్వాలాపురగ్రామసమీపమున మహానందివాడు అయిన పేదవైశ్యుడు సంసార నిర్వహణమునకు చేతగాక ఆర్థికదుస్థితికి బాధపడి యొక విస్తరిపై నెక్కి యందుండి క్రిందబడి మరణించినట్లు తెలిసినది.

మదరాసుధరలు

మదరాసు, అక్టోబరు 9:

వేరుసెనగ: (531 పౌ॥ జా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) ప్రాంతరకం మెషిడప్పు డిటో లఫిసువెల 54-4-0. 55-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు టాంటి 500 పౌను గంటి) 1 కి చెక్కురకం స్టాదులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సు తో సహా 140 0-0 పొంగాయ నూనె 38 పౌను గండర్వా 1 కి 18-2-9 కొబ్బరి నూనె (సిలోనురకం) 1100 కి 130-0-0-150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (బిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు టాంటి 500 పౌనులుగలవి 11 వ రకం 175-0-0

చక్కెర: కాన్పూరు 47-1-6 47-15-6 బంగారు, వెండి: పవరను 1 కి (చిల్లరవర) 45-10-0 పెట్రూలంగాదు తులం 67-12-0. సీసువెండి తులము 100 కి (తెరి) 124-8-0 తులం వెండి 1 కి 1-5-0.

సేల్స్‌టాక్సు. ప్రత్యేకం

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
సేలం.

ఆలసింపవద్దు!

పొదుపుకు, ఆదాకు ముఖ్యసాధనమయిన

సౌత్ యిండియా

కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి॥

యందు మీ జీవితమును భీమా చేసికొనుటకు వెంటనే ప్రయత్నించుటలో ఆలస్యము చేయవద్దు!

హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.

రికార్డు ఇ. 4132-44.
Wr. 2. ఇండియా.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసు,
బందరు, 26—8—44.

ఇండియాప్రభుత్వమువారిచే జారీచేయబడినది.

పగిలిపోయి రిసీవరు అధీనములోనున్న ఓడయొక్క నోటీసు.

వరుస నెంబరు		వస్తువులయొక్కయు, వాటిపైన ఏమైన గుర్తులుండినచో వాటియొక్కయు వర్ణనము	ఎక్కడ దొరకినది	ఎప్పుడు దొరకినది	ఊహింపబడిన విలువ	ఎక్కడ ఉన్నది
I	1.	పగిలిపోయిన ఒక ఇంగ్లీషు పడవ అడుగుభాగము, పలకలు.	కోనగ్రామపు సముద్రపుటొడ్డున	18—12—43	రు. 100/-	బందరు తా॥ స్టేషను సబ్ జైలు ఆవరణలో.
	2.	మూడుపలకల ఇత్తడిపీపాలు రెండు, ఎత్తు 4 అడుగులు, నొక్కియుంచిన మూది (కంప్రెస్‌డుకాటన్)తో నింపినవి.	డిటో	19—12—43	రు. 50/-	బందరు తాలూకా ఆఫీసు స్టాపు రూములో.
	3.	ఆరు సముద్రపటములు (1) ఉత్తర అట్లాంటికు మహాసముద్రము, (2) దక్షిణ అట్లాంటికు మహాసముద్రము, (3) ఉత్తర పసిఫికు మహాసముద్రము, (4) దక్షిణ పసిఫికుమహాసముద్రము, (5), (6) లు హిందూ మహాసముద్రపు పటములు.	డిటో	18—12—43	తెలియదు	డిటో డిటో
	4.	ఒక పాలినపెన్సిలు, రబ్బరు, ప్రొటెక్టరు కలిగియున్న ఒక ప్యాకెటు.	డిటో	18—12—43	రు. 0-4-0	డిటో డిటో
	5.	రెండు నీళ్లుచారని (వాటర్‌ప్రూఫ్) నూలుదుప్పట్లు, అంచులను కంతలు (ఐలెట్సు) కలిగియున్నవి.	డిటో	18—12—43	రు. 2/-	డిటో డిటో
	6.	జుడానుపోలిన పసుపుపచ్చని సమకోణ చతురశ్రపుగుడ్డ.	డిటో	18—12—43	రు. 0-8-0	డిటో డిటో
	7.	మెలివేసిన ఉక్కుమోకు, సాగగలిగినది, 4 అడుగులపొడవు, ప్రతివివరను కంతలు (ఐలెట్సు) కలిగినది.	డిటో	18—12—43	రు. 3/-	డిటో డిటో
	8.	అయిదు మెలివేసిన జనపనార మోకుముక్కలు.	డిటో	18—12—43	రు. 0-8-0	డిటో డిటో
	9.	4 అడుగులు × 2 అడుగుల కొయ్యబోర్డు ఒకటి.	డిటో	18—12—43	రు. 0-4-0	డిటో డిటో
	10.	పడవయొక్క చిన్న కొయ్యముక్కలు.	డిటో	18—12—43	రు. 0-4-0	డిటో డిటో
II.	1.	కొంత నూనెకలిగియున్న ఒక నూనెపీపా.	తాళ్లపాలెంగ్రామం చంగలరాయపట్నం	28— 2—44	రు. 5/-	డిటో డిటో
	2.	ఒక మోటారులారీ టైరు, ట్యూబు.	డిటో	19— 3—44	రు. 300/-	డిటో డిటో
	3.	కొయ్యదుంగ 7 గజములు × 32 అంగుళముల చుట్టుకొలత.	డిటో	27— 4—44	రు. 5/-	బందరు తా॥ స్టేషను సబ్ జైలు ఆవరణలో.
III.		పగిలిపోయిన ఇంగ్లీషుపడవయొక్క అడుగుభాగము.	కర అగ్రహారం సముద్రపు ఒడ్డు	29— 4—44	రు. 50/-	డిటో డిటో

(ఉత్తరవున)

హెడ్ గుమాస్తా.

రికార్డు ఇ. 4501-44.
Wr. 2. ఇండియా.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుగారి ఆఫీసు,
మచిలీపట్టణము, 28—8—44.

ఇండియాప్రభుత్వమువారిచే జారీచేయబడినది.

పగిలిపోయి రిసీవరు అధీనములోవున్న ఓడయొక్క నోటీసు.

వరుస నెంబరు	ఆస్తియొక్కయు ఆస్తిపైన ఏమైన గుర్తులుండిన ఆ గుర్తులయొక్కయు వర్ణన	వస్తువుయొక్క సైజు: పొడవు గ. అ. అం.	వెడల్పు గ. అ. అం.	బరువు లేక మందము గ. అ. అం.	ఎక్కడ దొరకినది	ఎప్పుడు దొరకినది	ఊహింపబడిన విలువ	ఎక్కడ ఉన్నది	రిమార్కులు
1	పడవ(బోటు)ఎ. ఆర్. ఎ. యస్. ఎ.పి.యస్.ఎ.	20 - -	4 - -	2 1 6	పెదపట్నం గ్రామంయొక్క గల్లగూడెం కద్ద సముద్రపు ఒడ్డు వద్దగ.	29-5-1944	ఇందుకు సంబంధించిన ప్రత్యేక జ్ఞానము లేక పోవుటచేత ఈ ఆస్తియొక్క విలువ తెలియుటకు వీలు లేదు. ఇది దాదాపు 5 లేక 6 వేల రూపాయలు ఖరీదు చేయవచ్చును	సముద్రపు ఒడ్డున ఇసుకలో కప్పబడి మోకులతో కట్టబడి యున్నది.	ఈ ఆస్తి ఎక్కువ కాలము నిలువయుంచిన చెడిపోవచ్చునని యు, అందుచే సరత్తగ్గిపోవచ్చునని యు తెల్పబడినది.
2	కొయ్యతీపా	1 - -	1 - -	1 - -					
3	ఓడమధ్య తెరచాప స్తంభము	14 - -	0 1 6	0 1 6					
4	ఓడవెనుక తెరచాప స్తంభము	8 - -	0 1 6	0 1 6					
5	డిటో	11 - -	0 0 9	0 0 9					
6	పేనిన కొబ్బరి మోకు	40 - -	- - -	- - -					
7	డిటో	44 - -	- - -	- - -					
8	కొయ్యబోర్డు	4 - -	0 2 3	0 0 2	(మందము)				
9	తెరచాప స్తంభము	14 - -	0 0 9	0 0 9					
10	చుక్కాను పిడి	3 - -	0 0 4	0 0 4					
11	మామిడిజాతి కొయ్యగుంగ	3 - -	0 0 4	0 0 4					
12	కొయ్యపలక	3 1 6	0 0 9	0 0 1					
13	డిటో	3 1 6	0 0 9	0 0 1					
14	డిటో	2 1 6	0 0 6	0 0 1					
15	డిటో	2 1 6	0 0 6	0 0 1					
16	డిటో	2 1 6	0 0 9	0 0 1½					
17	డిటో	2 - -	0 0 5	0 0 1					
18	డిటో	1 1 6	0 0 9	0 0 2					
19	డిటో	1 1 6	0 0 6	0 0 1					
20	డిటో	1 - -	0 0 9	0 0 2					
21	పాతతాటి మక్క	3 - -	0 0 6	0 0 1					
22	డిటో	3 1 6	0 0 4	0 0 1					
23	డిటో	3 1 6	0 0 4	0 0 ½					
24	డిటో	4 - -	0 0 4	0 0 ½					
25	డిటో	2 1 6	0 0 6	0 0 1					
26	డిటో	0 1 6	0 0 4	0 0 1					
27	మామిడిజాతి కొయ్యగుంగ	3 1 6	0 0 4	0 0 4					
28	కొయ్యముత్తి	2 0 0	0 0 9	0 0 9					
29	కొయ్యముక్కలు	0 1 6	0 0 5	0 0 1					
30	డిటో	0 1 6	0 0 4	0 0 2					
31	డిటో	0 1 6	0 0 4	0 0 4					
32	డిటో	0 1 6	0 0 4	0 0 ½					
33	డిటో	0 1 6	0 0 2	0 0 2					
34	డిటో	0 0 4	0 0 4	0 0 2					
35	చిన్నకొయ్యకర్ర	0 2 3	0 0 2	- 0 -					
36	గాజుసీసా అరపింటెడు పట్టు సైజుది								
37	డిటో								
38	డిటో								
39	డిటో								
40	రాతి ఫిరంగిగొట్టము	1 1 0	మట్టుకొలత ఇవ్వబడలేదు.						
41	కిస్టను	- - -	- - -	- - -					

(ఉత్తరవున)

హెడ్ గుమాస్తా.

వేదీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు. దశధరికాగితాలు. కాలికో బైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

వసంత కుసుమాకరము

మగువ మేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

కోడలకు, గాయములకు, బొబ్బలకు, మూలవ్యాధికి, పిల్లవాతమునకు

నెల వెల్సు

రోహిణీ సాల్వు వాడుడు.

దంతవ్యాధులకు, చినుకులకు, రక్తం కారుటకు, సెల్వెల్సు టూత్ పౌడర్ వాడుడు.

సెల్వెల్సు, మైసూరు.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలా మంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన జేవిళ్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అశక్తి బాధలు పడుదురు. వీటి కన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను జట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టరు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించు ఆమ్లమును(Acid)కడుపులోఅపాయకరమై ఏవిధమగు వాయువును (Gas) కలగనీయకుండా అన్నివికారములను కటింపచేయును

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేరలను మెల్లగా కడుపు సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించు మందిమంరు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించిచూడండి లోపలనుండు పండ్లను పెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును

అన్ని మంచి దుకాణములలోను కిమ్మతులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాకవళల హోతలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణి స్త్రీలకు యిమ్మని ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి వికారములను కట్టించును. M-33 V

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

వారక్కడ ఉన్నారు

పంటవారు, మంగళ్లు టాంకుత్రయివర్లుగా మారారు

మాండ్లా, బాలీబజారు ప్రదేశాల మధ్య బ్రిటిష్ టాంకులకు జపానువారికి ఏడు రోజులు యుద్ధం జరిగింది. బ్రిటిష్ టాంకులతో భారత కాల్బల దళాలు వున్నాయి. జపానువారు పదే పదే ముట్టడులు చేశారు. చివరికి జపానువారు తరిమి వెయ్యబడ్డారు.

పారిపోతున్న జపానువారిని తరిమి కొట్టవలసిందనీ, పాడయిన టాంకులను బాగు చెయ్యవలసిందనీ బ్రిటిష్ టాంకుదళ నాయకుడు ఉత్తరువుచేశాడు. అయితే టాంకులను నవపడానికి తగినంతమంది డ్రయివర్లు లేరని గ్రహించాడు. అప్పుడు ఆ దళంలో వున్న వంటలవారు, మంగళ్ళు వచ్చి మేము నడిపగల మన్నారు. నాయకునికి ఆశ్చర్యం వేసింది. వారికి అనుజ్ఞ యిచ్చాడు ... తత్ఫలితంగా మిగతా జపానువారి సర్వనాశనం జరిగింది.

ఇటువంటి వారితో కలిసి సైన్యంలో పనిచెయ్యా లనుకుంటే, ఏ రిక్రూటింగు ఆఫీసులోనయినా పూర్తి వివరాలు తెలుసుకోండి. 4

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మన్నగారూ! ఎప్పుడు చేస్తే నేడు ఏమిటిహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—కొపక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిదొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతే అక్కా!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుమా తెప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

—అనుభవ—
హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:—డాక్టరు. బి. యల్. నారాయణరావు.

పరిశోధకర్త:—డా॥ లంక రామారావు (ప్రిన్సిపల్ H. M. కాలేజి, కాకినాడ)

ఇది శాస్త్రసమ్మతముగను, అనుభవపూర్వకముగను, వ్రాయబడిన అమూల్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక, ఆంగ్ల, ఆయుర్వేద చికిత్సలును తెలుపబడినవి. నోరులేని పశుజాతికి నిరపాయకరమగు చికిత్స చేయదలచు, ప్రతి హోమోపతి, ఆయుర్వేదవైద్యునకు అత్యవసరమైన గ్రంథరాజము. హోమోపతి మెడికల్ కాలేజివారి పాఠ్యగ్రంథము. దీనిని వెలరు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం, S.O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

10.10.44 Telegram Address:— "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు

నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

మరాపు వ్యాపారము,

బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

స్వస్తికా బ్రాండ్ బండ్లటైరులు
టోంగా రబ్బరు

ఖడ్గ మృగచర్మమంత గట్టిగా వుండి, టెన్నిస్ బాలంత తేలికగా నుండును.

వాటితో మీ టోంగా మెత్తగా నడచును.

అవి చాలకాలంగా దివ్యంగా పనిచేయును. ఖరీదు చౌక.

మీ టోంగా బండికి యీ బ్రాండ్ టైరును అమర్చుకొనుడు.

గరుకునేలమీదను. మెత్తని నేలమీదను సమంగా నడచును.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

"నేనే జిన్నానైతే"

గాంధిసూచనలను నిరాకరించే వాడనుకాను

రాజగోపాలాచారి ప్రసంగం

మదరాసు, అక్టోబరు 9: "నేనే జిన్నానైతే గాంధిగారి సూచనలను నిరాకరించే వాడనుగాను. జిన్నా యిప్పుడు నిరాకరించుటవలన పాకిస్తాను స్థాపించే అవకాశాలు పోయినాయి. బొంబాయి సంభాషణలు విఫలమగుటకు కారణం ముస్లిం జిన్నా పైవిపైటు అంగీకరించకపోవుటే గాని, రెండు జాతుల సూత్రం గాంధి అంగీకరించక పోవుట గాదు." అని సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలం హిందీప్రచారసభలో గాంధి జయంతి ఉత్సవములు సందర్భమున అరవంలో ఉపన్యసించుచు నుడివిరి. బి. జగన్నాథదాసుగారు అధ్యక్షత వహించిరి.

హిందూ-ముస్లిము సఖ్యత రాయబారమునందు గాంధిగారు చాల నేర్పుతో ఓర్పుతో ప్రవర్తించినను, ప్రస్తుత దేశం యొక్క దురదృష్టంవల్లను నా యొక్క దుర్నక్షత్రంవల్లను అవి ఫలించలేదు. విఫలమగుటకు గాంధిగారు బాధ్యులుకారు. కాని యీసంభాషణలు విఫలమగుటవలనగాని, గాంధిగారు లాహోరు తీర్మానం అంగీకరించుటవల్లగాని, జిన్నా మా సూచనల నిరాకరించుటవల్లగాని దేశానికి ఎట్టి నష్టం కలుగలేదు. ఇండియాను విభజించకుండా మతసమస్య పరిష్కరింపదలచేవారికి మరికొంత వ్యవధి ఒసగబడెను కొందరన్నట్లు గాంధిగారి సూచనవల్ల పాకిస్తాను విభజన శాశ్వతంగా అంగీకరించబడినదని కొందరనుకున్నా నష్టం లేదు. విభజనకోరే పక్షంవారికి మన ప్రతిఘటనతల్లి మనపై ద్వేషం పెరుగుతుంది. ఇపుడా అవకాశం లేదు ముస్లిములు కొంతవరకు సంతృప్తిచెందిరి ఈ సంభాషణలవల్ల పరిస్థితులు యిదివరకు కన్న చెడలేదు.

"ముస్లిములేవారు కోరిందంతా నా సూచనయందంగీకరించితిమి అయినా జిన్నా ఆ సూచన లంగీకరించలేదు. భారతజాతీయవాదులు కోరిందంతా క్రిప్సు సూచనలలో యిమిడ్చినా భారతీయులంగీకరించలేదని 1942 లో బ్రిటిషువారాశ్చర్యపోయినట్లు,మన మిపుడు జిన్నా నిరాకరణకు ఆశ్చర్యపోతున్నాం.

"సంభాషణలు విఫలమయినచో మన సూచనలు ముస్లిములెపుడం గీకరించి నా అంగీకరింపదగ్గవిగా నిలిచియుండునా యని గాంధిగారిని ముందే నేనడుగ, అవునని రి. కనుక యీ సూచన లుపసంహరింపబడలేదు. ముస్లిములే విభజన అక్కరలేదంటే అది వేరే విషయం కాని వారు కావాలని కోరిన తవరకు యీ సూచనల ప్రకారం యిచ్చుటకు ఆర్భాటకర మందేమి.

పాకిస్థాను చేకూరే అవకాశం పోయింది

లాహోరు తీర్మానం ఎప్పటికేనా అమలుజరగాలంటే, అది గాంధిగారి సహకారంతల్లనే జరగాలి. భారతీయులపైవారి పలుకుబడి శక్తి అపారం. అపనికి యీ కెవ్వరూ పూనుకోలేరు. జిన్నాకు ఆవిషయం తెలిసియుండాలి. ఇపుడు గాంధి సూచించినపుడే జిన్నా అంగీకరించకపోవుటవల్ల పాకిస్థాను స్థాపించే అవకాశమే కదలుకున్నాడనుకుంటాను. నిజంగా అతనికి విభజన యిష్టంలేదా అనిపించింది. లేకుంటే యీ ఆదున గాంధిసూచనల కంగీకరించి, పాకిస్థాను స్థాపించి ఈ సరికి బ్రిటిషు అధికారం పోద్రోలుటకు చేతులు కలిపి పనిచేయవలసింది. నేనే జిన్నానైతే తప్పక అంగీకరించియుండును. పాకిస్తానంటే 6 కోట్ల జనసంఖ్య గల టర్కీ, ఇరాను, ఆఫ్గనిస్థానములకన్న పెద్దదై ఫ్రాంసుతో సరిసమానమైన విస్తీర్ణంగలదిగా నుండును. గంగా సింధు నదులు ప్రవహించుచు విశేషలోహ సంపదకల్గి యుండును. అట్టి పాకిస్తాన్ ఎందుకు జిన్నా యిపుడు నిరాకరించెను. ప్రతి కూలుర కేకలకు భయపడి పరిపాలించుకోలేనని నిరాకరించెనా? ఈ సంభాషణలు విఫలమయినందుకు విభజన వలదనే మనదేశీయులును, సఖ్యత కుదిరితే భయపడే బ్రిటిషువారును సంతసింతురు.

చీట్లు చేకలు గ్లేజు కార్డు గ్రోసు రు. 48/-
సుపీరియర్ ఆర్టు కార్డు రు 84
వివరములకు:
Dnyan Sagar Litho Press, Bombay 4.

అపన్నివారణకు భిక్షలు పెట్టండి

డాక్టర్ సయ్యద్ మహమ్మదు విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 8: కాంగ్రెసు కార్యవర్గ సభ్యులైన డాక్టరు సయ్యద్ మహమ్మదుగారు ఈ దినపత్రికగా ఒక ప్రకటన చేస్తున్నారు:

"మొన్న మొన్న దాదాపు పదేళ్లకు ముందటే మహా భూకంపక్షోభకు ఆహుతి అయిన బీహారు రాష్ట్రం మళ్లీ ఇంతలో అప్పుడే ఇంకొక మహా ఆపత్తుకు గురి అయింది ఈ రాష్ట్రాన్ని 1934 లో భూకంపం తుడిచి పారవేసినటు పాడుపెట్టిపోతే ఇప్పుడు 1944 లో కలరా మహామారి దాపరించి, విలయతాండవం చేస్తూ, జనాన్ని తుడిచిపెట్టుక పోతున్నది. అధికారుల లెక్కల ప్రకారం ఈ సంవత్సరం జనవరి మొదలు జూలై లోపల ఈ కలరా జాడ్యంవల్ల రెండులక్షల జనానికి పైగానే మరణించినట్లు తెలుస్తున్నది అనధికారుల అంచనాలు ఈ సంఖ్యకు బాగా మించిపోతున్నవి. అదంతా అనవసరమైన వివాదం ఉత్తర బీహారులోని మూడే మూడు జిల్లాలలో ఆరే ఆరుమాసాల్లో తేలిన ఈ రెండులక్షల సంఖ్యే జాలి గుండెలను మహా జలదరింపజేస్తున్నది. ఆ జిల్లాలస్థితి మహాభయంకరంగా వున్నది.

ఎటు చూచిన ప్రస్తుత బీహారు గొప్ప ఆపత్తులో పడివున్నది. అక్కడి వైతాళం దారిద్రంతో అటమటించి పోతూవున్నారు. పారిశ్రామికరువుకాటకాలతో వారిలోవున్న నిగ్రహశక్తి కాస్తా యెడుకొని పోయింది.

ఈ సందర్భంలో దేశమందలి ఉదార హృదయులందరూ-ముఖ్యంగా బొంబాయి వాస్తవ్యులు ఆపన్నులయిన బీహారు ప్రజలమీద కనికరము వహించి, మందు మాకులో, రొక్కమో ఎవరి యోగ్యతానుసారం వారు పాట్నాలోని బీహారు ఆపన్నివారణ కమిటీ కార్యదర్శికి ధారాళమైన విరాళాలు పంపి, పుణ్యం కట్టుకోవలెనని నేను ప్రార్థిస్తున్నాను."

దర్భాంగాలో గాంధిజయంతి

దర్భాంగా, అక్టోబరు 7: దర్భాంగాలోని "సెటాలులో మరికొన్ని నగరాలలోను గాంధిజయంతి చాలా వైభవంగా జరిగింది దీపావళినాడు పేదల అన్నదానంకోసం చాలా డబ్బువసూలు చేయబడుచున్నది

ఒకేజాతి విడబడవచ్చు

లాహోరు తీర్మానంలో ముస్లిము లధికంగా నున్న దేశం వేరుచేయాలన్నారు కాని, మాగాణి అనలేదు రాష్ట్రాలే కలపాలన్నారు. ఇండియా అంతా కలిసి చూస్తే ముస్లిములు అల్పసంఖ్యాకులే రాష్ట్రమంతా కలిపివేయవలదు. ముస్లిము లెక్కువగనున్న రాష్ట్రంలోనే కొన్ని జిల్లాలందు హిందువు అధికంగానున్నారు. అయితే అదృష్టవశాత్తు ముస్లిము లధికంగానున్న జిల్లాలన్ని ఒకచోట కలిసి వున్నవి. వాటిని మాత్రమే జిన్నాకోరిన బాగుండును. అట్లాగాక రాష్ట్రమంతాకోరెను. అపుడు నివాసులనడగండి వారిని ముస్లిము రాజ్యంలో చేర్చుట మంచిదికాదని, ఓట్లు గైకొనవలెనన్నాము. అందుకు జిన్నా అంగీకరించలేదు. అందుచే రాయబారం చెడిందిగాని రెండుజాతుల సిద్ధాంతంవల్లగాదు.

"ఇంగ్లాండువారుపోయి పోయి అమెరికావారు పోయి, ఇంగ్లీషువారితో యుద్ధంచేసి ప్రత్యేక జాతిగా నేర్పడిరి. ఇక్కడ గాంధి-జిన్నాలకు యుద్ధం జరగలేదు. (నవ్వు) కనుక హిందువులు ముస్లిములు రెండు భిన్నజాతులవారయినా కాకపోయినా, విడబడుటకు ఆక్షేపణయుండరాదు. ఇ. వి. రామస్వామినాయకరు దక్షిణాన ద్రవిడస్థాను ఏర్పాటు చేయాలని కోరుతున్నందున అతన్ని పిచ్చివాడనగలమా. ద్రవిడస్థాను ప్రత్యేకరాజ్యంగా నిర్వహింపగలరని నాయకరు ధైర్యంగానున్నాడు ద, ఇండియా ఇంగ్లాండంతపెద్దది. ప్రత్యేకంగా నిలువగలదు కాని అందలి ప్రజలిపుడు విభజనకోరుటలేదు. అవసరం వచ్చినపుడు ప్రత్యేకరాజ్యంగా నేర్పడుటకు ద ఇండియాకు సాధనసంపత్తి లేకపోలేదు.

జిన్నాకు ఆధైర్య మున్నట్లు లేదు. ముస్లిములు మాత్రమే అధికంగాగల ప్రాంతాలు మాత్రం పాకిస్తానులో చేరవచాలదని అతని యుద్దేశము. ముందుపుట్టిన సరిహద్దులతోనే రాష్ట్రాలను పాకిస్తానులో చేర్చి, తరువాత మహమ్మదీయేతరులు అధికంగా నున్నవి విడదీయాలంటాడు. అది సబబయిన పనికాదు. భావిశాంతికి భంగకరం కూడాను. పాకిస్తాను ప్రత్యేకంగా నున్నా, యుద్ధ సమయంలో దాని సంపద చాలక పోవచ్చు గాని శాంతి సమయంలో సరిపోవును. ఇండియా అంతా చూచినా యుద్ధ సమయంలో యితర దేశాల సహాయం లేనిది జరగదు.

ప్రజలు శాంతంగా హిందూ ముస్లిము ఒడంబడికకు కృషిచేసినచో, గాంధిగారి వేరొక జన్మదినోత్సవం సరికి, ఒడంబడిక కదురగలదని ఆశించుచున్నానని సి. ఆర్. తెలిపెను.

ఇండియా అమెరికా వర్తక సంబంధాలు

కీన్సు ప్రభువు అమెరికా ప్రయాణపు అంతరార్థం

లండన్, అక్టోబరు 7: కీన్సు ప్రభువు అమెరికాలో ఇప్పుడు మకాం చేసియుండడం చూచినవారు ఒకవిధమైన అరికరాయబారిగా పరిచేస్తున్నాడని తోస్తున్నది యుద్ధానంతరంకూడా అరువు కవులు పద్ధతి ప్రకారమ పరులు ఎట్లాసప్లయి కావలెనో ఆ విషయమై ప్రస్తుతం చర్చిస్తున్నారు ఇండియాకు బ్రిటనుచెల్లించవలసిన స్టర్లింగు ద్రవ్యమొత్తములను ఇంగ్లాండు చెల్లించకపోవడం బాగాలేదని అమెరికా వ్యాపారవేత్తలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇండియాకు యివ్వవలసిన బాకీ మొత్తం ఇంగ్లాండు యిచ్చిన ట్లయితే భారతీయులు తమకు కావలసిన యంత్రసామగ్రులను అమెరికానుంచి తెప్పించుకోగలరు. అందువల్ల అమెరికా వర్తకులకు మంచి లాభసాటిబేరం లభిస్తుంది. కాని ఇండియాకు యివ్వవలసిన పైకం ఇంగ్లాండు యివ్వకపోతే యీదిక్కుమైన వ్యాపారావకాశం అమెరికన్ వర్తకులకు లేకుండా పోతుంది. కనుక యీవిషయంలో అమెరికన్ వర్తకులను తృప్తిపరచుటకు ఒకఏర్పాటును చేయుటకు అనగా ఇండియాతో వ్యాపారంచేసి అమెరికన్ వర్తకులు తగు లాభాలుపొందే అవకాశములను కల్పించుటకు కీన్సుప్రభువు కొన్నిఏర్పాట్లను చేసి అమెరికన్ వర్తకులను సమాధానపరుచవచ్చును (యు. ప్రె)

అగర్వాలాగారి ఆర్థిక ప్రణాళిక

వర్ధా, అక్టోబరు 8: గాంధిమహాత్ముని ఆదర్శలక్ష్యముల ననుసరించి వర్ధాలోని వ్యాపార కళాశాల అధ్యక్షులగు యస్. యస్. అగర్వాలాగారు భారతదేశాభివృద్ధికి ఒక ఆర్థిక ప్రణాళికను తయారుచేశారు. దీనిని గాంధిగారికి వారి అంగీకారమిత్తమై సమర్పించారు. ఈ ప్రణాళిక విషయంలో గాంధిగారు చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. కిషోరిలాలు మశ్రువాలా మున్నగు ఆర్థిక ప్రవీణులు కూడా దీనిని విమర్శిస్తున్నారు. (యు. ప్రె.)

బౌద్ధగురువులకు న్యాయాధిపతి మందలింపు

కొలంబో, అక్టోబరు 8: 'మీ విహారములకు నేను వచ్చినప్పుడు నా పాదరక్షలను తీసి వచ్చెదను. న్యాయస్థానమునకు వచ్చినపుడు న్యాయస్థాన ఆచారముల తాము గౌరవించాలి' అని డా॥ ఆర్. ఎఫ్. డయాస్ గారు కొలంబోజిల్లాజడ్జి తాను కోర్టులో ప్రవేశించగానే బౌద్ధగురువులు లేవకపోయినందున మందలిస్తూ చెప్పారు. 'మీకు కోర్టులో నుంచోవటం ఇష్టంలేకపోతే కోర్టువారు ఆఫీసులైనమీదట కోర్టులో ప్రవేశించవలెనని' అన్నారు.

4692 సారాబుడ్లు పట్టుకోబడెను

కలకత్తా, అక్టోబరు 7: కలకత్తాలో ధర్మటోలాపోలీసులో 4692 సారాబుడ్లను (రూ 60 వేలు కిమ్మతుగలవి)పోలీసువారు పట్టుకొనిరి. ఈ సందర్భంలో ముగ్గురిని పోలీసులు అరెస్టుచేసిరి. (యు. ప్రె.)

పట్టణ వార్తలు

జాయింటు స్టాక్ బ్యాంకుల సమావేశ తీర్మానాలు

చెన్నపురి, అక్టోబరు 9: బ్యాంకుల డిపాజిట్ల స్థితితో సంబంధంలేకుండా అర్హమైన కేసులలో కనీసం రూ 5 లక్షలైనా ఇంకా పెట్టుబడి హెచ్చించుకోనివ్వవలెనని జాయింట్ స్టాక్ బ్యాంకుల మధ్యాహ్నం సమావేశంలో తీర్మానించారు. ఆయాప్రాంతాల గిడ్డంగుల స్కీము తయారు చెయ్యవలెనని అందు కొక ఉపసంఘాన్ని వేస్తూ ఒకతీర్మానం చేశారు రిజర్వుబ్యాంకులో నా షెడ్యూల్డు బ్యాంకులకుకూడా ప్రవేశం ఇవ్వాలని మూడోతీర్మానం తెలుపుతోంది.

ఉద్యోగుల మార్పు

జె డబ్ల్యు. స్వీటుగారు, సెలవునుండి రాగానే బ్లాక్ సర్కిలు కన్సర్వేటరుగా నియమింపబడిరి.

ఎస్. ఎ. మణిగారు, ప్రెసిడెన్సీకాలేజి ప్రొఫెసరు అనంతపురం దత్తమండలముల కాలేజి లెక్చరరుగ నియమింపబడిరి

రా॥ సా॥ సి. డి. సుబ్రహ్మణ్యంచెట్టి రాజమండ్రి ఆర్టు కాలేజి ప్రిన్సిపాలు 5/10 నుండి ఒకనెల సెలవొసంగబడిరి.

మదరాసు గవర్నరు పర్యటన రాష్ట్రక్రమం

మదరాసుమండలం, అక్టోబరు 7: మదరాసు గవర్నరుగారు రాబోవు వారమున వలపాళెంలో మాలాపురము యిరుకొన్ని యితర డోర్లలో పర్యటన మొదలిడుదురు. వారు మదరాసుకు తిరిగి వచ్చుటకు ముందు యీ నెలలో కొయంబుత్తూరు, వేలూరు, చిత్తూరు మున్నగు ప్రాంతాలను కూడా దర్శింతురు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

నాణ్యమే యెప్పుడు ప్రధానమైనది

టోష్ టీ

ఏజంట్లు:—దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ, 23, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

మీరు పెట్టగల ఉత్తమమైన పెట్టుబడి
విక్టరీలోన్‌కు
మంచి వడ్డీ వచ్చును

దీనికి ఎప్పటికీ పరిమితి లేదు
ఇది ఎన్నటికీ భద్రతగలది

ఏనాడైనా దీనిని అమ్ముకోవచ్చును

'నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్సులో గరిష్టపరిమితి మొత్తమును వేసి, ఇంకా మిగిలిన ధనమును అది భద్రమైన చోట వేయగోరువారు 3½ విక్టరీలోన్ పత్రములను కొనవలెను. దీనికి ఇండియా ఐశ్వర్యము ప్రాపుకున్నది. ప్రభుత్వంవారి గారంటీకున్నది. 1957 సెప్టెంబరు 1వ తేదినాడు ఈ ఋణ మొత్తము వాపసు ఇవ్వబడును.

మీ డబ్బు మీకు కావలసియుంటే:—1957 వరకు ఈ డబ్బు మీకు రాసేరాదని అనుకోవద్దు. విక్టరీలోన్ పత్రములను ఏనాడయినా బజారులో సులువుగా అమ్మివేయవచ్చునని జ్ఞాపకం ఉంచుకోండి.

హెచ్చుఖరీదులను తగ్గించడానికి తోడ్పడండి:—విక్టరీలోన్‌లో డబ్బు ఎక్కువ వేసిన కొద్దీ, వస్తువుల ఖరీదులు ఇంకా తగ్గును. ఇట్టి పెట్టుబడి వలన తప్పక ధరలు తగ్గిపోవును. అందువల్ల, మీ డబ్బుతో యుద్ధానంతరము ఎక్కువ వస్తువులు కొనవచ్చును.

ఈ ఋణమునుగురించి త్వరగా తెలుసుకోగల సూత్రనివరాలు:

1. ఈ ఋణ పత్రాలు అసలు ఖరీదుకు ఇవ్వబడును. 1957 సెప్టెంబరు 1వ తేదిన మీ సొమ్ము మీకు వాపసువచ్చును.
2. మళ్లీ ప్రకటన చెయ్యబడు వరకు ఈ ఋణపత్రాలు అమ్మకానికి ఉండును.
3. అర్థసంవత్సరానికి ఒకమారు చొప్పున, మార్చి 15, సెప్టెంబరు 15, వడ్డీ ఇవ్వబడు మందును.
4. ఈ ఋణ పత్రాలు కొనడం సులువు. మీబ్యాంకు వారికిగాని, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, బాన్‌పూర్‌లలోని ఏ రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాకు గాని, తక్కిన చోట్ల ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలకుగాని, ఏగవర్నమెంటు ట్రెజరీకిగాని దరఖాస్తుచేయుము.

తక్కువ ఖర్చు చెయ్యండి
ఎక్కువ మిగిల్చి కూడ పెట్టండి

3½%

విక్టరీలోన్

1957 సం

డబ్బు పెట్టుబడి పెట్టండి.

ఇండియా ప్రభుత్వపు ఆర్థికశాఖ వారి ప్రకటన.

AAA 1159 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.